www.andhrajyothy.com


# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20 మంచిర్యాల

బుధవారం 23-8-2017



మందమర్రి శివారులో శంకరయ్యదిగా చెబుతున్న స్థలం

## జాగను మింగి జబర్దస్తీ!

### ఇదో శంకరయ్య కథ(వ్య)థ

- అమాయక దళితున్ని ముంచిన భూబకాసురుడు
- 37 ఎకరాల భూమి కబ్జా.. సోలార్ ప్లాంట్‌కు విక్రయం
- సింగరేణి రిటైర్డ్ కార్మికుడి న్యాయపోరాటం

**జిల్లాలో** భూకబ్జాదారుల ఆగడాలకు ఇదో పరాకాష్ఠ! సింగరేణి రిటైర్డ్ కార్మికుడు శంకరయ్య కన్నీటి గాథ! ఈ పేద దళితుడు, బొగ్గుగనుల్లో చెమటోడ్చి సంపాదించిన మొత్తంతో 37 ఎకరాల భూమి కొనుగోలుచేశాడు. దానిని అడ్డదారిలో ఆక్రమించుకున్న ఓ బడాబాబు, సోలార్ ప్లాంట్‌కు విక్రయించి, సొమ్ముచేసుకున్నాడు. పోలీసులు, రెవెన్యూ అధికారులు సైతం అక్రమార్కుడికే వత్తాసు పలుకడంతో పాటు బాధితులపైనే కేసు పెట్టి నరకం చూపుతున్నారు. దీంతో ఏమి చేయాలో అర్థం కాని శంకరయ్య తనకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులను వేడుకుంటున్నాడు.

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

9

## ఏటేటా తగ్గుతున్న కార్మికులు

- ఐదేళ్ల క్రితం గుర్తింపు సంఘం ఎన్నికలు
- అప్పట్లో 63,429 మంది ఓటర్లు
- తాజాగా 55,376 మంది
- ఈ నెల 30న ఓటరు జాబితా ప్రకటన

**సింగరేణిలో** గుర్తింపుసంఘం ఎన్నికల సందడి మొదలుకాగా, ఐదేళ్ల క్రితంతో పోలిస్తే ప్రస్తుతం కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2012లో 63,429 మంది కార్మికులు ఉండగా, ఈ ఏడాది జూలై నాటికి ఆ సంఖ్య 55,376కు పడిపోయింది. ఈ నెల 30న ఓటరు జాబితా ప్రకటించనుండగా, దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశముంది.

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

8






ఎస్‌బిఐ ఎదుట బ్యాంకు ఉద్యోగుల నిరసన

## బ్యాంకింగ్ వ్యవస్థలో ప్రజావ్యతిరేక సంస్కరణలు వద్దు

- అనవసరపు చార్జీలు రద్దుచేయాలి
- సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి
- బ్యాంక్ ఉద్యోగుల డిమాండ్
- ఒకరోజు సమ్మె విజయవంతం

9

## మద్యంపై సమర సన్నాహం



- రహదారుల వెంట, జనావాసాల్లోని దుకాణాలను ఎత్తివేయాలనే డిమాండ్
- ఆందోళనకు సిద్ధమవుతున్న మహిళా సంఘాలు
- త్వరలో వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు
- స్పందించకపోతే ఉద్యమ ఉధృతికి కసరత్తు

**మంచిర్యాల జిల్లాలో** మద్యంపై సమరశంఖం పూరించేందుకు మహిళాలోకం సిద్ధమవుతున్నది. ఈమేరకు పీఓడబ్ల్యు, చైతన్య మహిళా సంఘం, సీపీఎం, సీపీఐ అనుబంధ మహిళా విభాగాల ఆధ్వర్యంలో కసరత్తు మొదలైంది. ప్రధానంగా రహదారుల వెంట, జనావాసాల్లోని దుకాణాలను వెంటనే ఎత్తివేయాలనీ, దశలవారీగా మద్యంపై నిషేధం అమలుచేయాలనే డిమాండ్‌తో ఈ ఉద్యమం సాగనుంది. త్వరలోనే వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తున్నది.

◆ నస్పూర్

9



మద్యం దిష్టి బొమ్మను తగలబెడుతున్న మహిళలు (ఫైల్)

ఇంటర్వ్యూ I.N.T.E.R.V.I.E.W

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తున్నాం

**- వై. సంపత్ కుమార్, మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి**



**మందమర్రి :** ప్రజాహితం, సమాజ చైతన్యమే లక్ష్యంగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని జిల్లా పౌరసంబంధాల అధికారి సంపత్ తెలిపారు. ప్రభుత్వం పాత్రికేయులకు పెద్దపీట వేసున్నదని ఈ క్రమంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నదని పేర్కొన్నారు. 'ఆంధ్రజ్యోతి'కి ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

**ఆంధ్రజ్యోతి :** జర్నలిస్టుల కోసం ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నారు?

**అధికారి :** ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమానికి కట్టుబడి ఉన్నది. ఈమేరకు పలు పథకాలు అమలుచేస్తున్నది. జీఓ 289 ప్రకారం, పత్రికల విలేకరులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తున్నాం. ఇప్పటికే 181మందికి బస్, రైల్వేపాసులు, 161 మందికి హెల్త్ కార్డులు అందజేశాం. వీరిలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఉన్నారు.

**ఆంధ్రజ్యోతి :** విధి నిర్వహణలో చనిపోయిన వారికి ఎలాంటి సహాయం అందిస్తున్నారు?

**అధికారి :** ప్రభుత్వం ప్రత్యేకంగా జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటుచేసింది. విధి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థికసాయంతో పాటు వారిళ్లలో పెళ్లీడు ఆడపిల్లలు ఉంటే వివాహానికి రూ.3 లక్షల చొప్పున అందజేస్తున్నాం. పిల్లల ఉన్నత చదువుల కోసం అర్హతను బట్టి ఆర్థిక సాయం మంజూరుచేస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి :** అక్రిడిటేషన్‌కార్డుల జారీకి ఎలాంటి నిబంధనలున్నాయి?

**అధికారి :** పత్రికలు, చానళ్లలో పనిచేసే జర్నలిస్టులకు ఆయా సంపాదకులు, బ్యూరో ఇన్‌చార్జిలు అందించే లేఖల ఆధారంగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరుచేస్తున్నాం. ఈ అంశాన్ని అక్రిడిటేషన్ కమిటీ చూసుకుంటుంది. గతంలో ఇచ్చిన కార్డుల సంఖ్య ఆధారంగా ప్రస్తుతం అందజేస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి :** జిల్లాలో జర్నలిస్టుల కోసం భవనం లేదుకదా? నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారా?

**అధికారి :** జిల్లాలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా భవనం లేదు. జర్నలిస్టులు కోరుకుంటే తప్పకుండా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. జిల్లాలో దాదాపు 561 మందికిపైగా విలేకరులున్నారు. వీరంతా సమావేశమయ్యేందుకు జిల్లాకేంద్రంలో భవనం ఉంటే బాగుంటుంది.

# గణ'పత్రం'.. పర్యావరణ మిత్రం!

● గణపతి పూజలో 21 పత్రాలు ● అన్నింటిలోనూ ఔషధ గుణాలు



వివిధ పత్రాలతో పూజలు అందుకుంటున్న వినాయక విగ్రహం



వినాయకుని పూజకు వినియోగించే పలు రకాల పత్రాలు

**భైంసా :** దేవతల్లో ప్రథమ పూజలందుకునేది వినాయకుడే. గణపతి పూజల్లో వినియోగించే పత్రాలన్నీ ఔషధ గుణాలు కలిగినవే. కరిముఖున్ని భక్తులు 21 రకాల పత్రాలతో కొలవడం ఆనవాయతీ. సహజంగా వినాయక చవితికి రెండు, మూడు రోజుల ముందు నుంచే పత్రాల సేకరణకు భక్తులు సిద్ధమవుతారు. ఈ క్రమంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించే పూజల్లో వినియోగించే పత్రాలు, అందులోని ఔషధ గుణాలు ఒక్కసారి తెలుసుకుందాం..

- **గరిక :** గ్రామీణ ప్రాంతాల్లో గరిక ఎక్కువగా లభిస్తుంది. అష్టోత్తర శతనామాలతో విఘ్నేశ్వర పూజచేసిన మరుసటి రోజు ఆ గరిక మొదళ్లను తుంచి వాటిని వేయించి, పిల్లలకు తినిపిస్తే వారిలో జ్ఞాపకశక్తి పెరుగుతుంది.
- **జిల్లేడు :** జిల్లేడును అర్కపత్రం అని కూడా అన్నారు. 41 రోజులు తెల్ల జిల్లేడుతో పూజలు చేస్తే సత్ఫలితాలు ఉంటాయి. జిల్లేడు పాము, తేలు విషాలను హరిస్తుంది.
- **మాచి పత్రం :** దీని కాషాయం దద్దుర్లను తగ్గిస్తుంది. తల నొప్పులు, వాతాన్ని నివారిస్తుంది.
- **బృహతీ పత్రం :** దీనిని వాకుడాకు అంటారు. ఒక రకమైన ముళ్ల చెట్టు. శ్లేష్మం, క్షయం, ఉబ్బసం, దగ్గును తగ్గిస్తుంది.
- **బిల్వ పత్రం :** దీన్ని మారేడు, బిలిబిత్తిరి అనే పేర్లతో పిలుస్తారు. బిల్వ పత్రం త్రిదళం శివుడికి ప్రీతి పాత్రమైంది. దీని పండ్ల గుజ్జు బంక విరోచనాలను తగ్గిస్తుంది.
- **దుద్దూర పత్రం :** దీనిని ఉమ్మెత్త ఆకు అంటారు. నల్ల ఉమ్మెత్త చాలా శ్రేష్టమైంది. వీటి ఆకులకు ఆముదం రాసి దీపపు సెగ చూపి గడ్డలపై రుద్దితే అందులోని చీము కారిపోతుంది. లైంగిక పరమైన వ్యాధులనూ నివారిస్తుంది.
- **బదిరీ పత్రం :** దీనికి రేగి ఆకు అంటారు. జీర్ణకోశ వ్యాధులను నివారిస్తుంది. రక్త దోషాలను హరిస్తుంది.
- **ఆపామార్గ పత్రం :** దీనిని ఉత్తరేణి అంటారు. పంటి జబ్బులకు మంచి మందుగా పనిచేస్తుంది.
- **తులసీ పత్రం :** జీర్ణ వ్యాధులను తగ్గిస్తుంది.
- **చూత పత్రం :** దీన్ని మామిడాకు అంటాం. మేహ కారపు మంటలను, రక్త అతిసారం తొలగిస్తుంది.
- **కర వీర పత్రం :** గన్నేరు ఆకు అంటారు. కణతులను కరిగిస్తుంది. జంతు విషాలను విరగ్గొడుతుంది.
- **విష్ణు క్రాంత :** ఇది ఒక రకమైన గడ్డి. నేలపై పాకుతూ విస్తారంగా పెరుగుతుంది. కాషాయం పైత్య జ్వరాలకు, రొమ్ము పడిశం, దగ్గు, ఉబ్బసం తగ్గుతుంది.
- **దాడిమీ పత్రం :** దీన్ని దానిమ్మ ఆకు అంటారు. నీళ్ల విరోచనాలు, నోటిపూత, జీర్ణకోశ వ్యాధుల నివారణకు వాడుతారు.
- **దేవదారు పత్రం :** వీటి ఆకులతో కాచిన తైలం కళ్లకు చలువ చేస్తుంది.
- **మరువక పత్రం :** మరువం అంటారు. జీర్ణశక్తిని పెంపొందించి ఆకలిని పుట్టిస్తుంది. జుట్టు రాలడాన్ని అరికడుతుంది.
- **సింధూర పత్రం :** వావిలాకు అటారు. దీని కాషాయం జ్వరాలు, కీళ్ల నొప్పుల తగ్గుదలకు ఉపయోగిస్తారు.
- **జాజి ఆకులు :** వాతం, పైత్యం, నోటి పూత, చర్మరోగాలు, గవద బిళ్లల నివారణకు వాడుతారు.
- **గండకీ పత్రం :** కొన్ని ప్రత్యేక ప్రదేశాల్లోనే దొరుకుతుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతోంది.
- **శమీపత్రం :** దీనినే జమ్మి ఆకు అంటారు. కపాన్ని హరిస్తుంది. కుష్టు వ్యాధి నివారణకు ఉపయోగపడుతుంది.
- **అశ్వత్థ పత్రం :** దీనిని రావి ఆకు అంటారు. జ్వరాలు, నోటి పూత, ఆస్తమాను తగ్గిస్తుంది.
- **అర్జున పత్రం :** దీన్ని మద్ది ఆకు అంటారు. మలాశయ దోషాలకు మందుగా ఉపకరిస్తుంది.

ఆధ్యాత్మికం

# మకరతోరణం వెనుక మర్మమిదే..

**- వంశీకృష్ణ శర్మ, గణపతి ఆలయం పూజారి**



**నస్పూర్ :** దేవాలయాల్లో ద్వారతోరణం మధ్యభాగాన కనుగుడ్లు ముందుకు చొచ్చుకు వచ్చిన ఒక రాక్షసముఖం కనిపిస్తుంది. దానికే మకరతోరణమని పేరు. ఇందుకు సంబంధించి పురాణాల్లో ఒక కథ ఉన్నది. పూర్వం కీర్తీముఖుడనే రాక్షసుడు బ్రహ్మను మెప్పించి అనేక వరాలను పొంది సమస్త భువనాలను, సంపదలను సొంతం చేసుకున్నాడు. చివరకు నారదుని ప్రేరణతో పరమశివుడి పత్ని అయిన జగన్మాతను పొందాలని ఆశపడ్డాడు. రాక్షసుడిపై ఆగ్రహంతో రగిలిపోయిన మహేశ్వరుడు, అగ్నిని సృష్టించి, కీర్తిముఖుడిని మింగివేయమని ఆజ్ఞాపిస్తాడు. ఆ అగ్ని లోకాలన్నింటినీ భస్మం చేస్తూ, రాక్షసున్ని వెంబడిస్తుంది. అలా లోకాలన్నీ తిరుగుతూ పరమశివుడి శరణు కోరాడు. భక్తవశంకరుడైన ఆయన, రాక్షసున్ని కాపాడేందుకు అగ్నిజ్వాలను ఉపసంహరించి, తన నుదుట మూడో కన్నుగా ధరించాడు. ఆ తర్వాత కీర్తిముఖుడు తనకు తట్టుకోలేనంత ఆకలి వేస్తున్నదనీ, తినడానికి ఏదైనా ఆహారం చూపమని మహాదేవున్ని కోరాడు. యుక్తిగా శివుడు 'నిన్ను నీవే తిను' మని చెప్పాడు. దీంతో మొసలి రూపం ధరించిన కీర్తిముఖుడు తోక భాగం నుంచి మింగడం మొదలుపెట్టాడు. కంఠం వరకూ తిని, మిగిలిన భాగం ఎలా తినాలో తెలియక, ఆకలి తీరక శివున్ని ప్రార్థించాడు. దీంతో ఆ దేవదేవుడు, 'నీవు ఈనాటి నుంచి సమస్త దేవాలయాల్లో తోరణ అగ్రభాగాన్ని అలంకరించి, దైవ దర్శనానికి ముందు వారిలోని దుష్ట ఆలోచనలు, అహంకారాన్ని తింటూ ఉండు..' అని సెలవిచ్చాడు. అలా నాటి నుంచి కీర్తీముఖుడు దేవలాయాల్లో తోరణ మధ్యభాగాన్ని అలంకరించి, తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నాడు.

Employee Voice

ఉద్యోగి వాయిస్

# సీఆర్‌పీలను రెగ్యులరైజ్ చేయాలి

**- దూట సత్యం, మంచిర్యాల జిల్లా సీఆర్‌పీల అసోసియేషన్ నాయకుడు**



**మందమర్రి :** కాంట్రాక్ట్ పద్ధతిలో నియమితులైన క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్(సీఆర్‌పీలు) గత ఐదేళ్లుగా శ్రమదోపిడీకి గురవుతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయడం లేదు. అరకొర జీతాలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారింది. ఒక్కో సీఆర్‌పీ తన క్లస్టర్ పరిధిలోని 20 పాఠశాలు సందర్శించి మధ్యాహ్నభోజనాన్ని పర్యవేక్షించాల్సి ఉంటుంది. స్కూల్ కాంప్లెక్స్‌లకు, మండల విద్యావనరుల కేంద్రానికి అనుసంధానకర్తలుగా విధులు నిర్వహిస్తున్నాం. ఏకోపాధ్యా పాఠశాలల్లో టీచర్ సెలవుపై వెళ్లినప్పుడు పాఠాలు బోధిస్తున్నాం. ఇంకా అనేక సమావేశాలకు, కాన్ఫరెన్సులకు హాజరవుతున్నాం. మారుమూల గ్రామాల్లో కనీస రవాణా సౌకర్యంలేని చోట పనిచేస్తున్నాం. ప్రభుత్వం రవాణా భత్యం కూడా చెల్లించడం లేదు. ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువగా పని భారం మోస్తున్న మమ్ములను విస్మరించడం సరైంది కాదు. ఇప్పటికైనా కాంట్రాక్ట్ పద్ధతికి స్వస్తి చెప్పి, మా అందరినీ రెగ్యులరైజ్ చేయాలి. లేదంటే దశలవారీగా ఉద్యమిస్తాం.

# కొడుకా...యాడబోతివి..

## ఆరుగురు తల్లులకు కడుపుకోత

**• రోడ్డు ప్రమాదంలో ఆరుగురు యువకుల దుర్మరణం • మరో ఐదుగురి పరిస్థితి విషమం**

**వాంకిడి :** తానొకటి తలిస్తే.. దైవం మరొకటి తలిచిందన్నట్లు.. రోడ్డు ప్రమాదం ఆరుగురి కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. సోమవారం ఉత్సాహంగా ఎడ్ల పొలాల అమావాస్య పండగను జరుపుకుని. మంగళవారం తమ ఇలవేల్పు భవానీ మాతను దర్శించుకుని.. బడుగ ఉత్సవాల ఆనందంలో ఉన్న వారిని గుర్తు తెలియని వాహనం తిరిగిరాని లోకాలకు పంపింది.. కుమరం భీం జిల్లా వాంకిడి మండలం బెండార గ్రామసమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కెరమెరి మండలానికి చెందిన ఆరుగురు మృతిచెందగా, ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. వాంకిడి మండలంలోని సరండి గ్రామసమీపంలోని బోడ గుట్టపై గల భవానీ మాత ఆలయం వద్ద ప్రతి సంవత్సరం పొలాల అమావాస్య మరుసటి రోజు జాతర నిర్వహిస్తారు. ఇందులో భాగంగా మంగళవారం నిర్వహించిన జాతరలో కెరమెరి మండలంలోని లింబుగూడ, అగర్‌వాడ, సాంగ్వీ, ఝరి గ్రామాలకు చెందిన 11 మంది పాల్గొని, ఆటోలో తిరిగి వస్తుండగా వాంకిడి మండలం బెండార గ్రామ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఆదె తిరుపతి(22), వెడ్మ అంబరావు(25)లు అక్కడికక్కడే మృతి చెందారు. ఆసిఫాబాద్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మోహర్లే సంతోష్(18) మృతిచెందాడు. మంచిర్యాలకు ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో లెండిగూరె రమేష్(14), మోహర్లె జ్ఞానేశ్వర్(18), నిగ్రపు నవీన్(18) మృతిచెందారు. మోహర్లె తిరుపతి, రాంచందర్, మోహర్లె సంతోష్, వడాయి గణేష్, రాక్రే రవీందర్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని ఆసిఫాబాద్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు మంచిర్యాల ఆసుప్రతిలో చికిత్స పొందుతున్నారు. సంఘటనా స్థలాన్ని కాగజ్‌నగర్ డీఎస్పీ హబీబ్‌ఖాన్, సీఐలు శ్రీనివాస్, ప్రసాద్‌రావు, అచ్చేశ్వర్‌రావు, ఎస్‌ఐలు రాజు, తుకరాం సందర్శించి గ్రామస్థుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు.


రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులు

### అందుబాటులో లేని డాక్టర్లు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆసిఫాబాద్ ఆసుపత్రికి తరలించగా, ఆసుపత్రిలో వైద్యులు లేక సకాలంలో వైద్యం అందలేదు. దీంతో కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న మోహర్లే సంతోష్ మృతిచెందాడు. మిగతా వారికి స్టాఫ్‌నర్స్‌లు ప్రథమ చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న వైద్యాధికారులు అరగంట తర్వాత ఆసుపత్రికి రావడంతో క్షతగాత్రుల బంధువులు, యువజన సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షతగాత్రులను మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, డీసీసీ ప్రధానకార్యదర్శి కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు, కెరమెరి జడ్పీటీసీ అబ్దుల్ కలాంలు పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మంచిర్యాల కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు ఫోన్‌లో విషయాన్ని వివరించి క్షతగాత్రులకు ప్రైవేటు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని కోరారు.


రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులు


మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జడ్పీటీసీ అబ్దుల్ కలాం

### కెరమెరిలో విషాదం

**కెరమెరి :** రోడ్డు ప్రమాదంలో మండలంలోని నీమ్‌గూడ, ఝరి, అగుర్‌వాడ, సాంగ్వీ గ్రామాలకు చెందిన వారు మృతిచెందడంతో విషాదం అలుముకుంది. నీమ్‌గూడకు చెందిన ఆదె తిరుపతి, మోర్లె సంతోష్, అగుర్‌వాడకు చెందిన జ్ఞానేశ్వర్, వెడ్మ అంబరావు, సాంగ్వీకి చెందిన లెండిగూరె రమేష్‌లు ప్రమాదంలో మృతిచెందారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబసభ్యులు సమాచారం తెలుసుకోవడంతో రోధనలు మిన్నంటాయి. మృతి వార్త మండలవ్యాప్తంగా దావనంలా వ్యాపించడంతో మృతుల కుటుంబాలను, క్షతగాత్రుల కుటుంబాలను వారి బంధువులు, గ్రామస్థులు పెద్దఎత్తున తరలివచ్చి పరామర్శించారు.


ఆసిఫాబాద్ ఆసుపత్రిలో రోధిస్తున్న కుటుంబ సభ్యులు


కార్డెన్ సెర్చ్‌లో పోలీసులు పట్టుకున్న ద్విచక్ర వాహనాలు

### చట్టవ్యతిరేక కార్యకలాపాలు

## అరికట్టేందుకే కార్డెన్ సెర్చ్

**• మందమర్రి సీఐ రాంచందర్‌రావు**

**మందమర్రి :** చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టి, అనుమానితులను గుర్తించడానికే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మందమర్రి సీఐ రాంచందర్‌రావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీ, విద్యానగర్, చుంచుకాలనీలో పోలీస్‌కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఎలాంటి ధృవీకరణపత్రాలు లేని 26 ద్విచక్ర వాహనాలు, రెండుఆటోలు, ఒక ట్రాలీలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా సీఐ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్డన్‌సెర్చ్ ద్వారా పట్టుకున్న వాహనాలన్నింటినీ సీజ్‌చేస్తామని తెలిపారు. సమాజ అభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారని తెలిపారు. కొద్దినెలలుగా ధృవీకరణపత్రాలు లేని వాహనాలను నడపవద్దని చెబుతున్నా చాలా మంది వాహనదారులు పట్టించుకోకపోవడం లేదన్నారు. గతంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారికి కౌన్సెలింగ్ నిర్వహించి సమాజంలో వారు సత్ప్రవర్తనతో ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎవరైనా అనుమానితులు వచ్చినా, సంఘ వ్యతిరేక కార్యకలాపాలు జరిగినా కాలనీ వాసులు తమకు సమాచారం అందించాలన్నారు. వారిపేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సెర్చ్‌లో మందమర్రి ఎస్సై ప్రదీప్, రామకృష్ణాపూర్ ఎస్సై ప్రేంకుమార్, దేవాపూర్ ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### నాటుసారా విక్రయిస్తున్న మహిళ అరెస్ట్


అరెస్టు చేసిన మహిళతో ఎక్సైజ్ ఎస్సై శారద

**మంచిర్యాల రూరల్ :** మంచిర్యాల పట్టణం ఎన్టీఆర్ నగర్‌లో గుడుంబా విక్రయిస్తున్న విష్ణుభక్తుల రాజేశ్వరిని ఎక్సైజ్ సీఐ నరేందర్, ఎస్సై శారదలు అరెస్ట్‌చేశారు. ఈ సందర్భంగా సీఐ అరెస్టు వివరాలను తెలిపారు. మంచిర్యాల పట్టణంలో గుడుంబా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు మంగళవారం ఉదయం పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో దాడులు చేయగా విష్ణుభక్తుల రాజేశ్వరి ఇంట్లో ఐదు లీటర్ల గుడుంబా లభించిందన్నారు. రాజేశ్వరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చి జైలుకు పంపించినట్లు తెలిపారు. గతంలో రాజేశ్వరి నాటుసారా అమ్మకూడదని మంచిర్యాల తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినప్పటికీ నాటుసారా విక్రయిస్తూ పట్టుపడడంతో బ్రాంచి కేసుగా నమోదు చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది లింగన్న, సురేష్, శ్రీనివాస్, రజిత, మౌనిక, తిరుమల, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

**కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం రెట్టెపల్లి అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న టేకు కల్పను అటవీ అధికారులు దాడిచేసి పట్టుకున్నారు. కొంతకాలంగా తిర్యాణి మండలం నుంచి టేకు కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారనే సమాచారంతో ముందస్తుగా తనిఖీలు చేపట్టినట్లు బెల్లంపల్లి ఫారెస్ట్ రేజ్ ఆపీసర్ వినయ్‌కుమార్ సాహు అన్నారు. మల్కెపల్లి పంచాయతీ తోకగూడెం వాగువద్ద నిల్వచేసిన రూ. 26వేల విలువగల టేకు కలపను స్వాధీనం చేసుకున్నట్లు బెల్లంపల్లి ఫారెస్ట్ రేజ్ ఆపీసర్ వినయ్ కుమార్ సాహు అన్నారు. ఈ దాడిలో ముత్యంపల్లి ఫారెస్ట్ సెక్షన్‌ఆఫీసర్ హైమద్, బీట్ ఆఫీసర్లు శ్రీనివాస్, రజిత, స్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కలపను స్వాధీనం చేసుకున్న అటవీ అధికారులు

## 'ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'

**మంచిర్యాల క్రైం:** ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ఆవరణలో రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ, ,ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్ నాయకులు కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేస్కేల్‌ను వెంటనే అమలు చేయాలని, 30 శాతం ఐఆర్ ఇవ్వాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షల్లో జీ లక్ష్మణ్, మురళి, రెడ్డి, జె రాములు, ఎం రాజన్న, ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వారికి సీపీఐ నాయకులు జోగుల మల్లయ్య, చాడమహేందర్‌రెడ్డి, నర్సయ్య, కుర్ర అంజి సంఘీభావం తెలిపారు.

## ఏడో రోజు కొనసాగిన సెర్ప్ ఉద్యోగుల సమ్మె

**మంచిర్యాల రూరల్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) కార్యాలయం వద్ద ఏడో రోజు సెర్ప్ ఉద్యోగుల (కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు, ఎకౌంటెంట్)ల నిరవదిక సమ్మె కొనసాగింది. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు బండి కిరణ్‌గౌడ్, ఉపాద్యక్షుడు ఆనంద్‌బాబు, కార్యధర్శి మహేష్, సహాయ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా రాజా బహదూర్ జయంతి

**మంచిర్యాల టౌన్:** గోల్కొండ పత్రిక వ్యవస్థాపకులు రాజా బహదూర్ వెంకటరామరెడ్డి 149వ జయంతి వేడుకలను మంగళవారం మంచిర్యాలలో రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజా బహదూర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు నరహరి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాజా బహదూర్ సేవలను స్మృతించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డైట్ లెక్షరర్ తుమ్మల మల్లారెడ్డి, రెడ్డి జాగృతి జిల్లా యువజన అధ్యక్షుడు తోడె సతీష్, డిజిటల్ మీడియా అధ్యక్షుడు గడ్డం సాయికిరన్‌రెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## హరితహారంపై కళాజాతా

**దండేపల్లి:** తెలంగాణ హరితహారం పథకం కార్యక్రమంలో భాగంగా దండేపల్లి మండలం గుడిరేవు గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో మంగళవారం కళాకారులు మమిళ్ల లక్ష్మణ్, ముల్కల్లా మురళి ఆధ్వర్యంలో హరితహారం పథకంపై కళాజాతా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచు చిట్ల మంజుబార్గవి, తాళ్లపేట డిప్యూటి అటవీ రెంజ్ అధికారి అరుణ్‌కుమార్, మాజీ వైస్ ఎంపిపి చిట్ల శ్రీనివాస్, స్దానిక నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

## అదృశ్యమైన వ్యక్తిని అప్పగించిన పోలీసులు

**మంచిర్యాల క్రైం:** మూడు రోజుల క్రితం కోటపల్లి మండలం బ్రాహ్మనపల్లికి చెందిన శివయ్య (30) ఇంట్లో నుండి అదృశ్యమయ్యాడు. కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా మంచిర్యాల పోలీసులకు అందిన సమాచారం మేరకు పాత మంచిర్యాల శివారులో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని స్థానిక ఎస్సై శ్రీనివాస్ యాదవ్, సిబ్బంది అదుపులోకి తీసుకొని శివయ్య కుటుంబ సభ్యులకు అప్పగించారు. శివయ్య మానసిక పరిస్థితి భాగా లేదని తెలిపారు. చాకచక్యంగా వ్యవహారించిన పోలీసులను స్థానికులు అభినందించారు.

## 'మహాధర్నాకు సిద్ధం కావాలి'

**జన్నారం:** సీపీఎస్ రద్దే లక్ష్యంగా మహాధర్నా ప్రతీ ఉపాద్యాయ ఉద్యోగి సిద్దం కావాలని సీపీఎస్ రాష్ట్ర అద్యక్షుడు దాముక కమలాకర్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్దానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ నాయకుల ఎంపీడీఓ శివకృష్ణ, ఆర్ఐ సంతోష్, రమేష్, సత్యం, జాడి మురళి, సింగూరి గోపాల్, శంకర్, జాడి గంగాధర్, శ్రీధర్, సతీష్, కట్టరాజమౌళి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన మహారుద్రాభిషేకం

**శ్రీరాంపూర్:** శ్రీరాంపూర్‌లోని శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న మహారుద్రాభిషేకం పూజలు మంగళవారం ముగిశాయి. శ్రావణ మాసం పరమ శివునికి నెల రోజుల పాటు ప్రతి రోజు అన్ని రకాల పూలు, నైవేద్యాలతో పూజలను నిర్వహించారు. మంగళవారం ముగింపు సందర్భంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విశేష పూజలు, కుంకుమ పూజలు, అన్నపూజలు నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్ దంపతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మరుగుదొడ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలి

**మంచిర్యాల క్రైం :** జిల్లాలో పూర్తి స్దాయిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన పంచాయతీ సెక్రెటరీలు,ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా పంచాయతీ కార్యధర్శులు, సర్పంచ్‌లతో, వార్డు మెంబర్లతో ఆయా గ్రామాలలో అవగాహన కల్పించి పూర్తి స్దాయిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండల స్దాయిలో, డివిజన్ స్దాయిలో అవగాహన సదస్సు నిర్వహించి వ్యక్తిగతమరుగుదొడ్ల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. మరుగుదొడ్లు నిర్మించడమే కాకుండా వాటిని వాడుకునే విధంగా చూడాలని అన్నారు.

# పాత్రికేయుల సమస్యలు పరిష్కరించాలని వినతి

**లక్షెట్టిపేట:** పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం లక్షెట్టిపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రింట్‌మీడియా పాత్రికేయులు తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పాత్రికేయులందరికీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అక్రిడిటేషన్ కార్డులు, ఇంటిస్థలాలతో పాటు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం, హెల్త్‌కార్డుల విడుదల చేయాలన్నారు. ప్రమాదంలో ఏ పాత్రికేయుడు మరణించినా వారి కుటంబ సభ్యులకు బీమా సౌకర్యం కల్పించాలని, ప్రెస్‌క్లబ్ కోసం స్థలాన్ని కేటాయిస్తూ భవనం నిర్మించి ఇవ్వాలని కోరారు. పాత్రికేయుల పిల్లలకు ఉచిత విద్యను అందజేసేలా ఆదేశాలు ఇవ్వాలని, ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని పాత్రికేయులకు అందజేయాలని, సబ్సిడీ రుణాలను అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ)జిల్లా ఉపాధ్యక్షులు వంగల మధుసూధన్, మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మైలారపు శ్రీనివాస్, రాజేశ్వర్, ఉపాధ్యక్షులు ప్రసన్నకుమార్, పాత్రికేయులు పారువెల్ల సతీష్, చీకటి తిరుపతి, చింతల శ్రీనివాస్, తిరుమల్, క్రిష్ణలు వున్నారు.



జన్నారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన జర్నలిస్టులు

**జన్నారంలో..**

**జన్నారం:** జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం, అక్రిడేషన్ కార్డులు వెంటనే అందజేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. అనంతరం తహసీల్దార్ లింగన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు చిలువేరు నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దెనెక్కక ముందు ఉద్యమంలో బాగం పంచుకున్న జర్నలిస్టుల రుణం తీర్చుకుంటానని, ప్రతీ జర్నలిస్టుకు డబుల్ బెడ్‌రూం, అక్రిడేషన్ కార్డు, హెల్త్ కార్డులను అందజేయడం కనీసం వారి హక్కు అన్నారు. ప్రతీ జర్నలిస్టు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీల వర్షం కురిపించి నేడు విసర్మరించడం సరికాదన్నారు. రాష్ట్రంలోని ప్రతీ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ అందించడానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే నాయకులు గోపాల్‌రెడ్డి, గడ్డం బానుకిరణ్, వేణుగోపాల్‌గుప్త, కందుల రమేష్, ప్రశాంత్, పవన్‌కుమార్, రాజలింగం, శీలం శేఖర్, జాడి వెంకటల‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# 'ఎంఆర్ టీకాను తప్పనిసరిగా వేయించాలి'



మెకాసిగూడ పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

**మంచిర్యాల రూరల్:** విద్యార్థులకు రోగాలు రాకుండా ఉండటానికి ఎంఆర్‌టీకాను తప్పనిసరిగా వేయించాలని హాజీపూర్ పీహెచ్‌సీ వైద్యురాలు అర్చన పేర్కొన్నారు. మంగళవారం హాజీపూర్ మండలంలోని ముల్కల్ల గ్రామంలో గుడ్‌మార్నింగ్ గ్రామర్‌స్కూల్‌లో విద్యార్థులకు ఎంఆర్ టీకాను వేసి ఆమె మాట్లాడారు. తట్టు, రూబెల్లా వ్యాదులు ధరిచేరకుండా టీకాలు వేయించాలని సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, హెచ్‌ఈఓ సుధాకర్, మేరి అంజలీన, ప్రధానోపాధ్యాయుడు కాండ్రపు రవీందర్, ఉపాధ్యాయులు బియ్యాల రమేష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

**దండేపల్లి:** ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలతోనే మిజిల్స్, రూబెల్లా వ్యాధులను నివారించవచ్చని తాళ్లపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రవికిరణ్ అన్నారు. దండేపల్లి మండలం నాగసముద్రం పంచాయతీ పరిదిలోని మెకాసిగూడ, మాకులపేట, నాయక్‌పుగూడతో పాటు పలు గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ టికాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి, వైద్య సిబ్బంది వేశారు. ఈసందర్భంగా వైద్యుడు డా.రవికిణ్ మాట్లాడుతూ ఎంఆర్ టీకాల వ్యాక్సిన్ సెప్టెంబర్ 25 వరకు కొనసాగుతోందన్నారు. 9నెలల నుంచి మొదలు 15 ఏళ్ల వరకు విద్యార్థులకు తప్పని సరిగా మీజిల్స్, రూబెల్లా టికాలను వేయించాలన్నారు. ఒక్క టీకాలతో రెండు వ్యాధులను నివారించవచ్చున్నారు. మీజిల్స్, రూబెల్లా(తట్టు)లను ప్రాణాంతకమైన వ్యాధి అన్నారు. రుబెల్లా సోకిన మహిళకు పుట్టబోయే శిశువుకు జనన లోపాలు ఏర్పాడే అవకాశం ఉంటుందన్నారు.

## స్వచ్ఛభారత్ విజయవంతం

**ఆంధ్రజ్యోతి, మంచిర్యాల:** స్వచ్ఛభారత్‌ను విజయవంతం చేసినందుకుగాను సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ గని మేనేజర్లను, కార్మికులను ఆయన అభినందించారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష సమావేశంలో కేంద్ర బొగ్గు శాఖ కార్యధర్శి సుశీల్‌తో సమీక్షించారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 16 నుంచి 31 వరకు 15 రోజుల పాటు స్వచ్ఛపక్వాడ నిర్వహించాలని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఇచ్చిన పిలుపు మేరకు సింగరేణి సంస్థ తనకు సంబంధించిన 12 ఏరియాలలో పరిశుభ్రత పక్షోత్సవాన్ని స్ఫూర్థిదాయకంగా నిర్వహించింది.

ఈ కార్యక్రమాన్ని ఆగష్టు 15వ తేదీన కొత్తగూడెంలో సంస్థ చైర్మన్ ఆండ్ ఎండీ ఎన్ శ్రీధర్ సంస్థ డైరెక్టర్‌లతో కలిసి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని ఏరియాల్లోని కాలనీలు, హాస్పిటల్స్, ఓవర్‌హెడ్ ట్యాంక్స్, కాలనీ డ్రైన్స్, స్కూల్స్, మొదలగు ప్రాంతాల్లో పూర్తిగా చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రపరచడం జరిగిందన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**మంచిర్యాల క్రైం:** మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో అక్ర మంగా మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు 200 బాటిళ్లను పట్టుకున్నట్లు రైల్వే ఎస్సై జితెందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రామగుండం మల్లేష్, సుంకరి బాపులు వైన్‌షాపులో బాటిళ్లను కొనుగోలు చేసి మహారాష్ట్రకు తరలించేందుకు సిద్ధం గా ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపించారు.

## మండపాల వద్ద డీజే వినియోగించవద్దు

**శ్రీరాంపూర్:** శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గణేష్ మండళ్ళ వద్ద ధ్వని కాలుష్యానికి కారణమయ్యే డీజే సౌండ్ వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని శ్రీరాంపూర్ సీఐ నారాయణనాయక్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌లో వివిధ గణేష్ మండళ్ళ నిర్వాహకులతో పీస్ కమిటి సమావేశం నిర్వహించారు.

# 'మట్టి వినాయకులనే పూజించాలి'

**మంచిర్యాల టౌన్:** వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టి వినాయకులను పూజించాలని జిల్లా విద్యాశాఖాధికారి రవికాంత్‌రావు కోరారు. గ్రీన్‌కోర్, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓల సమావేశం ఏర్పాటు చేయగా డీఈఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మట్టి వినాయకులను తయారుచేయడంలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న గ్రీన్‌కోర్ జిల్లా మాస్టర్ ట్రైనర్ గుండేటి యోగేశ్వర్‌ను ఈ సందర్భంగా డీఈఓతోపాటు ఎంఈవోలు, ప్రధానాపోధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం మట్టి వినాయకుల తయారీపై అవగాహన కల్పించారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ బుధవారం మట్టి వినాయకుల తయారీపై కార్యశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి తాను తయారు చేసిన మట్టి వినాయకునితో ఇంటిలో పూజలు నిర్వహించేలా తన తల్లిదండ్రులను కోరాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి ప్రభాకర్, సైన్స్ అధికారి మధుబాబు పాల్గొన్నారు.



గుండేటిని సన్మానిస్తున్న డీఈవో

# 'విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి'

**జన్నారం:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి ఇప్పటి వరకు విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని జిల్లా కమిటి సభ్యుల దుంపల రంజిత్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గద్దెనెక్కక ముందు ఇచ్చిన హామీలన్ని నీటి మూటలయ్యాయన్నారు. కేజీ టూ పీజీ విధానం అంటూ విద్యార్ధి ప్రపంచాన్ని మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌళిక వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

## 'గొల్లకుర్మలు శాస్త్రీయ పద్ధతులు పాటించాలి'

**భీమారం:** గొర్రెలకు సీజనల్‌గా సంక్రమించే వ్యాధుల గురించి ఆందోళన చెందవద్దని నూతన శాస్త్రీయ యాజమాన్య పద్దతులను అవలంభించాలని వెటర్నరి ఏడీ కుమారస్వామి కుమార స్వామి సూచించారు. మంగళ వారం భీమారం మండలంలోని ఖాజిపల్లి, నర్సింగపూర్, దాంపూర్ గ్రామాల్లో పర్యటించి సబ్సిడీ గొర్రెల లబ్ధిదారులతో మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని గొళ్లకుర్మల ఆర్థిక స్వావలంబనకే ప్రవేశపెట్టిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమారస్వామితో పాటు స్థానిక వెటర్నరి డాక్టర్ సతీష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# రహదారి ఇలా.. నడిచేది ఎలా..?

● లంబడిపల్లిలో కంపుకొడుతున్న రహదారులు

● చోద్యం చూస్తున్న అధికారులు


బురదమయమైన లంబడిపల్లి రహదారి

**చెన్నూర్:** మండలంలోని కిష్టం పేట గ్రామ పంచాయతీ లంబడిపల్లి గ్రామములో రహదారులన్నీ బురద మయమై కంపుకొడుతున్నాయి. అయినా సంభందిత అధికారులు పట్టించుకున్న పాపా న పోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మూడు రోజుల క్రితం కురిసిన వర్షాలకు నాళాల్లోని నీరంతా రహదా రులపై ప్రవహించి దుర్గంధం వ్యాపి స్తుందని గ్రామస్థులు వాపోతున్నారు. రహదారులన్ని మోకాలి లోతు బురద మయం కావడంతో పాఠశాలకు, క ళాశాలలకు వెల్లే విద్యార్థులు నరక యాతన పడుతున్నారు. వారం రోజుల నుంచి రహదారులన్ని బరదమయంతో దర్శన మిస్తున్నప్పటికీ సంభందిత గ్రామ పంచాయతీ అధికా రులు పట్టించుకోక పోవడంపై గ్రామస్థులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామములో వీధి దీపాలు లేక పోవడం మూలంగా రాత్రి పూట బయ టకు వెళ్లాలంటే ప్రజలు భయబ్రాంతులకు గురవుతు న్నారు. అలాగే గ్రామంలో పారిశుధ్యం లోపించడంతో ఈగలు, దోమలు, క్రిమి కీటకాలు వ్యాప్తి చెంది గ్రామ స్థులు జ్వరాల బారిన పడుతున్నారు. గ్రామంలో రక్షిత మంచినీటి సౌకర్యం లేక పోవడంతో గ్రామస్థులు కలు షిత నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారని గ్రామ స్థులు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికార యత్రాంగం స్పందించి లంబడిపల్లిలో నెలకొన్న సమస్యలను పరిష్క రించాలని గ్రామస్థులు కోరుతున్నారు. లేని పక్షంలో ఎంపీడీవో కార్యాయలం ఎదుట అందోళన కార్యక్ర మాలు చేపడుతామని వారు హెచ్చరించారు.

## 'శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి'

**జైపూర్:** గణేశ్ నవరాత్రులతో పాటు బక్రీద్ పండుగలు ఏక కాలంలో వస్తున్నం దున శాంతియుత వాతావరణంలో సంబరాలు జరుపుకోవాలని శ్రీరాంపూర్ సీఐ నారా యణ తెలిపారు. ఇందారం గ్రామ పోలీస్ అధికారి చుంచు గంగన్న ఆధ్వర్యంలో మంగళవారం ఇందారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ సీఐ నారాయణ మాట్లాడు తూ రెండు పండుగలు ఏకాలంలో వస్తున్నం దున ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని పేర్కొన్నారు. గణేష్ విగ్రహాల ఏర్పాటుతో పాటు నవరాత్రులు జరుపుకో వడంలో తమకు సహకరించాలని పేర్కొన్నారు. భక్తి మార్గంలో నవరాత్రులు నిర్వహిం చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జక్కుల వెంకటేశం, ఎంపీటీసీ సభ్యులు సుంకరి విమల శ్రీనివాస్‌తో పాటు గ్రామానికి చెందిన గణేష్ మండళ్ల నిర్వాహకులు, ముస్లీ కుల పెద్దలు పాల్గొన్నారు.

**భీమారం:** ఈ నెల 25న ప్రారంభం అయ్యే గణేష్ ఉత్సవాలకు శాంతి భద్రతలకు భంగం కలించినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజిరెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఖాజీపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జనమైత్రి పోలీస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో మత సామరస్యానికి పాటుపడాలని, సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ప్రజలకు హితవు పలికారు. రాత్రి 10గంటల తరువాత డీజే సౌండ్‌సిస్టమ్స్ ఏర్పాటు చేసి ప్రజల ఏకాంతానికి భంగం కలిగించరాదని ఆయన సూచించారు. ముఖ్యంగా యువత శాంతి భద్రతల సంరక్షణకు పాటుపడాలని, రెచ్చగొట్టే దోరణిని విడనాడాలని, సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఆయన యువతకు ఉద్బోద చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజిరెడ్డితో పాటు హెడ్‌కానిస్టేబుల్ సత్తయ్య, జీవన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల ధర్నా

● ఎట్టకేలకు దిగివచ్చిన యంత్రాంగం

● ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన



వినతి పత్రం అందజేస్తున్న వసతి గృహ విద్యార్థులు

**కోటపల్లి:** 'సంక్షేమం కరువు' శీర్షికన మంగళ వారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంతో అటు అధికా రుల్లో, ఇటు విద్యార్థి సంఘాల్లో కదలిక వచ్చింది. కోటపల్లిలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులు సమస్యలతో సహవాసం చేస్తుండటం, వర్షం వస్తే గదుల్లోకి నీరు చేర డం, గోడలు పదునుగా మారి విద్యుత్ ప్రసారం జరగడం లాంటి సమస్యలు రాజ్యమేలుతున్న వైనాన్ని ఆంధ్ర జ్యోతిలో రావడంతో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు సమస్యల పరిష్కారానికి నడుం బిగించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులు తమ సమస్యలను పరిష్క రించాలని కోరుతూ రోడ్డెక్కారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డూర్కె మోహన్, జిల్లా కార్యదర్శి అరిగెల మహేష్‌ల ఆధ్వ ర్యంలో విద్యార్థులంతా ప్లకా ర్డులు చేతబూని ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వ హించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. వసతి గృహ సమ స్యలతో పాటు రెగ్యూలర్ వార్డెన్‌ను నియమించాలని, మెను ప్రకారం భోజనం అందించాలని కోరుతూ తహసీ ల్దార్ మధుసూదన్‌కు వినతి పత్రం అందజే శారు. దీంతో తహ సీల్దార్ మధుసూదన్ స్వయంగా వసతి గృహాన్ని సంద ర్శించారు. శిథిలమైన వసతి గృహంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ప్రత్యేక్షంగా పరిశీలించిన ఆయన ఇక్కడి విద్యార్థులకు ప్రత్యామ్నాయ వసతులు కల్పించేం దుకు కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి విద్యార్థులకు న్యాయం చేస్తానని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

## చికిత్స పొందుతున్న కార్మికులకు విప్ పరామర్శ

**రామకృష్ణాపూర్:** మందమర్రి ఏరియాలోని రామకృష్ణా పూర్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికు లను మంగళవారం ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు పరామ ర్శించారు. కాసిపేట గని ప్రమాదంలో గాయపడిన ముత్యం కొమురయ్య, కోలిపాక పోశంలను చికిత్స విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.

కార్మికులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. విప్ వెంట రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, మందమర్రి టిఆర్ఎస్ నాయకులు తదిత రులు ఉన్నారు.

# 'జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి'


వినతి పత్రం సమర్పిస్తున్న విలేకరులు

**చెన్నూర్:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చాలని కోరుతూ మంగళవారం చెన్నూర్ టీయూడబ్ల్యూజే జర్నలిస్టు నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో జర్నలి స్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా అధ్యక్షుడు ప్రకా ష్‌రెడ్డి కలెక్టరేట్ ఎదుట చేస్తున్న అమరణదీక్షకు మద్ద తుగా తహసీల్దార్ కార్యాలయంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు నేటికి అక్రిడిటేషన్ కార్డు అందించక పోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలి స్టుల పరిష్కారానికి కృషి చేయాలని వారు డిమాండ్ చేశా రు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో వివిధ దిన పత్రిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జనరల్ బాడీ సమావేశం

**మందమర్రి రూరల్:** నేడు సాధారణ మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10గంటలకు జరుగుతుందని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీపీ బొలిశెట్టి కనక య్యలు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావే శానికి మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతి నిధులు హాజరు కావాలని వారు పేర్కొన్నారు.

## 'వికలాంగుల హక్కులే ధ్యేయంగా పోరాటం'

**మందమర్రి:** వికలాంగుల హక్కుల సాధనే ధ్యేయంగా ఎలాంటి పోరాటాలకైనా తాము సిద్ధంగా ఉన్నామని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కౌన్సిల్ సభ్యుడు పెద్దపెల్లి స త్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం మందమర్రి ప్రెస్‌క్ల బ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకష్ణ నేతృత్వంలో వీహెచ్‌పీఎస్ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ సంస్థ ఆవిర్భవించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని, దీంతో అన్ని మండల కేంద్రాల్లో జెండాలను ఎగరవేయాలన్నారు. నవం బర్ 26న లక్షలాది మంది వికలాంగుల విశ్వరూప మహాసభ హైదరాబాద్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సభ విజయవంతానికి అందరూ తరలి రావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పట్టణ నాయకులు రాచర్ల రాజయ్య, ఇందూరి రమేష్, రాం శ్రీనివాస్, కోట తిరుపతి, నాగచైతన్య, కోట తిరుపతి, మేడ లింగన్న, బీవీ అప్పారావు, తదితరులు ఉన్నారు.

## 'అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి'

**మందమర్రి రూరల్:** మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందికి గురి చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు సాయి, సాగర్‌లు మాట్లాడుతూ కార్పోరేట్ విద్య పేరుతో ప్రైవేట్ పాఠశాలల్లో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని వారి పట్ల చర్యలు తీసుకోవాలని ఎంఈఓను కోరారు. ఈ కార్యక్రమంలో సాయికృష్ణ, రమేష్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## 'సర్వీసు రూల్స్‌ను వెంటనే రూపొందించాలి'

**చెన్నూర్:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు వెంటనే సర్వీసు రూల్స్‌ను రూపొందించి బదిలీలు, ప్రమోషన్లు కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని పద్మానగర్ కాలని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 10 వ పీఆర్సీ ప్రకారం పోస్టుకు తగిన వేతనం చెల్లించాలని ఆమె కోరారు. ఉపా ధ్యాయులకు హెల్త్‌కార్డులు పూర్థిగా సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ సమస్యలపై ఈ నెల 28 న కలె క్టరేట్‌ల ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు రవికు మార్, శంకరయ్య, మహేష్ తదితరులు ఉన్నారు.

## బోరుబావి ప్రారంభం

**చెన్నూర్:** పట్టణంలోని ఒకటో వార్డు అస్నాద్ రోడ్ ప్రాంతంలో మంగళవారం బోరుబావిని ప్రారంభించినట్లు సర్పంచ్ క్రిష్ణ తెలిపారు. కాలనీవాసుల సౌకర్యార్థం గ్రామ పంచా యతీ నిధులు(14వ ఆర్థికసంఘం)రూ. 40 వేల వ్యయంతో బోరు వావికి విద్యుత్ మోటర్‌ను అమర్చి ఇంటింటికి పైపులైను ద్వారా నీటి సౌకర్యం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ములో వార్డు సభ్యులు రాజబాబు, బాపు, అర్జున్, మల్లయ్య కాల నీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందారం ఓసీ నిర్ణయాన్ని నిరసిస్తూ సింగరేణి దిష్టి బొమ్మ దహనం

**జైపూర్:** ఇందారం ఓపన్‌కాస్ట్ గని ఏర్పాటు విషయంలో మొండిగా వ్యవహరిస్తున్న సింగరేణి యాజమాన్యం ఓపన్‌కాస్ట్ తవ్వకాలకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించడాన్ని నిరసిస్తు మంగళవారం సాయంత్రం ఇందారం పాత బస్టాండ్ వద్ద టేకు మట్ల రోడ్డుపై సింగరేణి దిష్టిబొమ్మను దహనం చేశారు. సింగరేణి ఇందారం ఓసీ ఏర్పాటును విరమించుకోవాలని ఓసీ వ్యతిరేక కమిటీ యూత్ అధ్యక్షుడు అరికే సంతోష్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యకృరమంలో శ్రీపతిరావు, రేగుంట గట్టయ్య, ప్రశాంత్, సురేష్, కిరణ్, సంతోష్, మధూకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతం

**బెల్లంపల్లి టౌన్:** ఐక్య బ్యాంకుల ఉద్యోగుల ఫోరం పిలుపు మేరకు మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని బ్యాంకు ఉద్యోగులు మంగళవారం ఒక్క రోజు సమ్మెలో పాల్గొన్నారు. పట్టణంలోని ఎస్‌బీఐ ప్రధాన శాఖతో పాటు అశోక్‌నగర్, కాల్‌టెక్స్, ఆకెనపల్లి, ఆంధ్రాబ్యాంకు ఇతర సహకార బ్యాంకు, టీజీబీ తదితర బ్యాంకులను మూసి వేశారు. ఉద్యోగులు సమ్మె చేయడంతో బ్యాంకులు వెలవెలబోయాయి. ఈ సందర్భంగా బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ జాతీయ బ్యాంకులను ఇతర బ్యాంకుల్లో విలీనం చేసే విధానాన్ని ప్రైవేట్ బ్యాంకుల ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## లక్షల్లో ఆదాయం వస్తున్నా అభివృద్ధి శూన్యం



అధ్వానంగా ఉన్న సింగరేణి కళావేదిక భవనం

**బెల్లంపల్లి టౌన్:** బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి కళావేదికను నిర్వహించడం ద్వారా ప్రతి యేట సింగరేణి సంస్థకు లక్షల రూపాలయ ఆదాయం వస్తోంది. ఈ సింగరేణి కళాభవనాన్ని 2011లో నాటి జీఎం సీవీ రెడ్డి ప్రారంభించారు. సింగరేణి కార్మికులు వివిధ శుభకార్యాల కోసం దీనిని ఏర్పాటు చేశారు. పట్టణంలో కార్మికులు కళావేదికను అద్దెకు తీసుకొని వివిధ శుభకార్యాలు జరుపుకుంటున్నారు. దీని ద్వారా సింగరేణి సంస్థకు లక్షల రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ ఈ కళావేదిక అబివృద్ధి విషయంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. కళావేదిక ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం, కళావేదికలో సరైన సౌకర్యాలు నామమాత్రంగానే కనిపించడం వేలల్లో అద్దె ఉండటంతో కార్మికులు ఇతర ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా మందమర్రి ఏరియా జీఎం, సింగరేణి సంస్థ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తిస్థాయిలో సింగరేణి కళావేదికను అభివృద్ధి పరిచి కార్మికులకు వినియోగంలోకి వచ్చేలా తగు సౌకర్యాలు కల్పించాలని సింగరేణి కార్మికులు, ప్రజలు కోరుతున్నారు.

## చెరువుల కుంభకోణంపై విచారణ

**కాసిపేట:** దర్మరావుపేట ప్రాథమిక సహకార సంఘంలో జరిగిన 14,83,000వేల కుంభకోణంపై మంగళవారం జిల్లా అధికారులు సంజీరెడ్డి, తారామణిలు విచారణ చేపట్టారు. 2014లో సహకార సంఘం ద్వారా రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. ఇందులో వచ్చిన డబ్బులను కొంత మంది సొంత అవసరాలకు వాడుకోవడంతో నిధులు గోల్‌మాల్ అయ్యాయి. దీనిపై గతంలో జిల్లా అధికారులు పలు దఫాలుగా విచారణ చేపట్టినప్పటికీ ఎలాంటి ఫలితాలు లభించలేదు. దీంతో ఈ ఏడాది జిల్లా అధికారులు దీని విచారణపై వేగవంతం చేశారు. అందులో భాగంగానే పూర్తిస్థాయిలో విచారణ చేసి సమగ్ర నివేదకను అందజేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. సొసైటీ డబ్బుల అవకతవకలపై సమగ్ర విచారణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని సభ్యులు అధికారులను కోరారు. దీంతో విచారణను సెప్టెంబర్ 8కి వాయిదా వేశారు. వచ్చే నెల 8న డైరెక్టర్లు, సిబ్బంది జిల్లా కేంద్రంలో హాజరు కావాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వంశికృష్ణరావు, డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, సత్యనారాయణ, సీఈఓ భద్రయ్య, జాడి పోశం, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలి

● తహసీల్దార్ రామచంద్రయ్య

**తాండూర్:** జాతీయ స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలకు ఎంపికైన తాండూర్ మండల విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా రాణించి పతకాలు సాధించాలని తహసీల్దార్ రామచంద్రయ్య సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాండూర్, విద్యాభారతి ఉన్నత పాఠశాలలకు చెందిన 7గురు విద్యార్థులు జాతీయ స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా మంగళవారం తహసీల్దార్ వారికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రామచంద్రయ్య మాట్లాడుతూ మండలానికి చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం అభినందించదగిన విషయమన్నారు. జాతీయ స్థాయిలో కిక్‌బాక్సింగ్‌లో రాణించి మండలానికి, శిక్షకురాలికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వారిలో కొల్లూరి అంజలి, ఎ.సుశ్మిత, కె.అరుణ, సిహెచ్.వెంకటస్వామి, ఎస్.అభిరామ్, పి.ఆదర్శ, ఎ.స్వస్తిక్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకురాలు ఎం.శ్రీలత, ఎ ఎస్సై సాగర్(కిక్ బాక్సింగ్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్), డిప్యూటీ తహశీల్దార్ మాణిక్‌రావు, విద్యాభారతి ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాస్, ఆర్ఐ శ్యామ్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

# జానపద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

● ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవం

**కాసిపేట:** జానపద, వృత్తి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని జానపద కళాకారుల సంఘం జిల్లా నాయకులు దుర్గం విజయ్‌కుమార్ అన్నారు. మంగళవా రం కోమటిచేనులో ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర ప్రత్యేకమైనది. తెలంగాన యాస, బాష, ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత జానపద కళాకారులదే అన్నారు. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం వృత్తికళాకారులకు, జానపద కళాకారులకు పెన్షన్ మంజూరుచేసి అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం వీరిని ఆదుకొని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాసు సుధాకర్, జానపద కళాకారులు, వృత్తి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న జానపద కళాకారులు

**నెన్నెలలో...**

**నెన్నెల:** అంతర్జాతీయ జానపద కళల దినోత్సవాన్ని మంగళవారం నెన్నెల మండలం కోనంపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ కొడిపె భారతి కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడారు. మన సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు తెలియజేసేందుకు జానపద కళలు తోడ్పడతాయన్నారు. సినిమాలు, టీవీల ప్రభావంతో అవసాన దశలో ఉన్న ఒగ్గుకథ, బుర్రకథ, యక్షగానం, గుస్సాడీ లాంటి కళలను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తెలంగాణలో బహుళ ప్రాచుర్యం పొందిన ఒగ్గు కళారూపానికి జీవం పోస్తున్న కోనంపేట కళాకారుల కృషిని కొనియాడారు. ఒగ్గు ప్రదర్శనల ద్వారా రాష్ట్రం నలుమూలలా నెన్నెల మండలానికి పేరుప్రతిష్టలు తెచ్చి పెడుతున్న ఒగ్గు బృందాలను అభినందించారు. ఈ సందర్భంగా ఒగ్గుకళా బృందం నాయకులు ఏనుగుల శంకర్, గుంటి శ్రీశైలం, డప్పు కళాకారుడు తైదల జక్కయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొడిపె శంకర్, సర్పంచ్ చిన్నక్క, కళాకారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మహాధర్నా విజయవంతం చేయాలి

● సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం - రాష్ట్ర కార్యదర్శి శివరామ కృష్ణ



గోడప్రతులను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు


**భీమిని:** సీపీఎస్(కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ కోరారు. మంగళవారం భీమిని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో మహాధర్నా గోడప్రతులను విడుదల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. లోప భూయిష్టంగా ఉన్న సీపీఎస్‌ను రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. 2004 తర్వాత నియామకమైన ప్రభుత్వ ఉద్యోగుల్లో కనీస పెన్షన్ లేకపోవడం, డెత్‌కం రిటైర్‌మెంట్ గ్రాట్యుటీ లేకపోవడంతో ఉద్యోగ విరమణ అనంతరం వారి కుటుంబాలు రోడ్డుపై పడవల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు భూలక్ష్మి, మండల అధ్యక్షుడు దార రమేష్, టీటీయూ ప్రధాన కార్యదర్శి లింగయ్య, శ్రీనివాస్, సాంబమూర్తి, రామన్న, రషీద్, ప్రణీత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**భీమిని:** మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశంలో మండలంలోని అభివృద్ధి పనులు, సమస్యలపై, తదితర అంశాలు చర్చించనున్నట్లు తెలిపారు. దీనికి భీమిని మండలం, నూతనంగా ఏర్పడిన కన్నెపల్లి మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పూర్తి వివరాలతో సకాలంలో హాజరు కావాలని ఆమె కోరారు.

## ‘ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి’

**బెల్లంపల్లి టౌన్:** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన టీపీసీసీ కార్యదర్శి మత్తమారి సూరిబాబు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గరీబ్ హటావో నినాదం తీసుకువచ్చి పేదరిక నిర్మూలన కోసం ఆమె ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాసష్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అఫ్జల్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కటకం సతీష్ం, ఓబీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాంయాదవ్, కాంగ్రెస్ సేవాదల్ జిల్లా చైర్మన్ బండి రాము యాదవ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాజేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లారపు చిన రాజం, జిమ్మిడి భానయ్య, నల్ల చక్రపాని, పట్టణ కాంగ్రెస్ నాయకులు అంకం రవి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సూరిబాబు

## ‘శాంతియుతంగా నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి’

**బెల్లంపల్లి టౌన్:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా జరుపుకోవాలని బెల్లంపల్లి 1వ టౌన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు. మంగళవారం పట్టణంలోని పద్మశాలి భవన్‌లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకునే గణేష్ మండల్‌లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, ప్రతి ఒక్కరూ మండలిలకు విద్యుత్‌ను అక్రమంగా వినియోగించరాదని, గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు నాడు జరిగే నిమజ్జన కార్యక్రమంలో డీజేలు వినియోగించరాదని ఆయన తెలిపారు. నిబంధనలు పాటించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 1వ టౌన్ ఇన్‌స్పెక్టర్ గంగరాజగౌడ్, రెండవ టౌన్ ఎస్‌హెచ్‌ఓ సురేష్, తాళ్లగురిజాల ఎస్సై మల్లేషం, మున్సిపల్ కౌన్సిలర్ ఎస్‌కే యూసుఫ్, కోఆప్షన్ సభ్యుడు నిజాముద్దీన్, శాంతి కమిటీ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**కాసిపేట:** హిందూ, ముస్లింలు మత సామరస్యాన్ని కాపాడి పండగలు జరుపుకోవాలని దేవాపూర్ ఎస్సై శ్రీకాంత్, ఆర్ఐ వరలక్ష్మి అన్నారు. మంగళవారం దేవాపూర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ శాంతియుత వాతావర ణంలో పండగలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ గణేష్ మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల మండలి నిర్వహకులు తాత్కాలిక విద్యుత్ వినియోగంపై రుసుమును ముందస్తుగా చెల్లించాలని ఏఈ రాంమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండపాల వద్ద ఒక కిలో వాట్ లోడ్ వాడితే 1406, కిలోన్నరకు 2085, రెండు కిలోల వాట్ లోడ్ వాడితే 2,745, రెండు కిలోల వాట్ లోడ్ పెరిగితే రూ.2,745 తో పాటుగా ప్రతి కిలో వాట్‌కు రూ.1406 అదనంగా చెల్లించాలి. వీటికి సంబంధించిన పూర్తి వివరాలను సెక్షన్ ఆఫీసర్‌లను కలిసి రుసుము చెల్లించాలి. మండపాల వద్ద నాణ్యమైన విద్యుత్ వైర్లనే వాడాలని ఆయన సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తపడాలన్నారు.

# ఎంఆర్ వ్యాక్సినేషన్ రాష్ట్ర పరిశీలకుల పర్యటన

**నెన్నెల:** మండలంలో కొనసాగుతున్న మీజిల్స్, రుబెల్లా వ్యాధి నిరోదక టీకాల కార్యక్రమాన్ని మంగళవారం స్టేట్ అబ్జర్వర్ అమరేంద్ర గాంధీ పరిశీలించారు. మండలంలోని కుశ్నపల్లి, నందులపల్లి, ఘన్‌పూర్, దుబ్బపల్లి గ్రామాలను సందర్శించారు. వ్యాక్సినేషన్‌లో తీసుకుంటున్న జాగ్రత్తలు, టీకాలు వేస్తున్న తీరు గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు, నిర్ధేశించుకున్న లక్ష్యం గురించి వాకాబు చేశారు. అర్హులైన పిల్లలందరికి తప్పకుండా టీకాలు వేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యాక్సినేషన్ కేంద్రాల నిర్వాహన తీరుపై స్టేట్ అబ్జర్వర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణ ఉన్నారు.

# దినఫలాలు

**అదృష్టసంఖ్యలు: 5, 7**

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

**మిథునరాశి: (మే21-జూన్21):** ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పెట్టుబడులతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.

**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.

**సింహరాశి: (జూలై24-ఆగస్ట్23):** ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.

**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.

**మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20):** బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

# 'డిగ్రీ కాలేజీలను కేయూలోనే కొనసాగించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ విద్యార్థి జేఏసీ నాయకులు

**మంచిర్యాల రూరల్:** మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలలోని డిగ్రీ కళాశాలలను కాకతీయ విశ్వవిద్యాలయంలోనే కొనసాగించాలని తెలంగాణ విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడారు. దశాబ్ద కాలంగా మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలోని డిగ్రీ కళాశాలలు కాకతీయ యూనివర్సిటీకి అనుబంధంగా కొనసాగించారన్నారు. ప్రస్తుతం టీఆర్ఎస్ ప్రభుత్వం శాతవాహన యూనివర్సిటీలో కలపాలన్న ప్రతిపాదనను తెరపైకి తీసుకువచ్చిందన్నారు. ఈ ప్రతిపాదనతో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులు కేయూకు వెళ్లడానికి రైలు సౌకర్యం ఉందన్నారు. కానీ శాతవాహన యూనివర్సిటీ వెళ్లడానికి దూర భారం అవుతుందన్నారు. కేయూ యూనివర్సిటీకి న్యాక్ గుర్తింపు ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలోని డిగ్రీ కళాశాలలను కేయూ అనుబంధ కాలేజీలుగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ తోట రాజేష్, కన్వీనర్ చిప్పకుర్తి శ్రీనివాస్, వైస్ చైర్మన్ చంద్రగిరి నరేష్, కో కన్వీనర్ అనపర్తి యువరాజ్, అధికార ప్రతినిధి మెట్‌పల్లి రంజిత్‌రావు, జేఏసీ సభ్యులు నల్ల నాగేంద్రప్రసాద్, ఎస్‌కే సల్మాన్ పాల్గొన్నారు.

## 'మంచిర్యాల ఎమ్మెల్యే రాజీనామా చేయాలి'

**మంచిర్యాల క్రైం:** భూ కబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ పదవికి రాజీనామా చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బోడ జనార్దన్ డిమాండ్ చేశారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 324లో 57 ఎకరాల భూమిని అక్రమంగా తండ్రి పేరిట ఎలా బదలాయించుకున్నారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యేతో పాటు అతని అనుచరులు రాంచెరువు, పోశమ్మ చెరువు, రాళ్లవాగు, భూదాన్ భూమి, గర్మిళ్ల చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లుగా మార్చి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో చేరుతానని వచ్చిన వార్త అవాస్తవమని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో కోశాధికారి గోపతి మల్లేష్ పాల్గొన్నారు.

# ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

● టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి



మాట్లాడుతున్న శాంతకుమారి

**కోటపల్లి:** ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి అన్నారు. మంగళవారం కోటపల్లి ఆదర్శ పాఠశాలలో అవర్లీబేస్డ్, అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల పక్షాన టీఎస్‌యూటీఎఫ్ ముందుండి పోరాడుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్న ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వకపోవడం దారుణమన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జీవో నెంబర్ 14 సూచిస్తున్నా ఇంతవరకు అమలు కాకపోవడం దారుణమన్నారు. మోడల్‌స్కూల్‌లలో పని చేసే అవర్లీ బేస్డ్ ఉపాధ్యాయులకు నెలకు వేతనం రూ.22వేలు అందించాలన్నారు. అలాగే కస్తూర్బాగాంధీ పాఠశాలల సీఆర్‌టీలకు పదో పీఆర్సీ ప్రకారం పోస్టుకు తగిన వేతనం చెల్లించాలని మహిళా ఉపాధ్యాయులకు ఆరు నెలల ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్‌ల సాధనకు ఈ నెల 28న జిల్లా కలెక్టరేట్‌ల ముందు ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఉపాధ్యాయులతో కలిసి ఆమె విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, జిల్లా కార్యదర్శి శంకరయ్య, కోశాధికారి రాజవేణు, అవర్లీబేస్డ్ ఉపాధ్యాయుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటరమణ, నాయకులు మహేష్, వీరస్వామి, భారతి, చంద్ర లేఖ, సరిత, ఆమని, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌స్పైర్ మేళా రిజిస్ట్రేషన్ గడువు పొడిగింపు

**శ్రీరాంపూర్:** జిల్లాలో ఇప్పటివరకు ఇన్‌స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఆన్‌లైన్‌లో ఆయా పాఠశాలలు తమ విద్యార్థుల ప్రదర్శనలను రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ప్రభుత్వం సెప్టెంబర్ 15వరకు గడువు పెంచిందని జిల్లా సైన్స్ అధికారి(డీఎస్‌ఓ)మధుబాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఆన్‌లైన్‌లో వన్‌టైం రిజిస్ట్రేషన్, విద్యార్థుల నామినేషన్ పూర్తి చేయని వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. మొదట స్కూల్ రిజిస్ట్రేషన్ చేసుకుని గడువు లోపు విద్యార్థుల ప్రాజెక్టు వివరాలను నమోదు చేయాలన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఇన్‌స్పైర్‌వార్డ్స్‌డీఎస్‌టీ.జీఓవీ.ఇన్ అడ్రస్ ద్వారా వెబ్ పేజీ ఓపెన్ చేసినప్పుడు దానిలో స్కూల్ అథార్టిని క్లిక్ చేసినప్పుడు వన్‌టైం రిజిస్ట్రేషన్ వస్తుందని పేర్కొన్నారు. దాన్ని పూర్తి చేసిన తర్వాత ఆన్‌లైన్ మోడ్ వస్తుందన్నారు. దాన్ని క్లిక్ చేస్తే న్యూ స్కూల్ రిజిస్ట్రేషన్ ఫామ్ వస్తుందన్నారు. దానిలో స్కూల్ మెయిల్, డైస్ నెంబర్, కొత్త జిల్లా పేరును నమోదు చేయాలన్నారు. తర్వాత ఫార్వర్డ్ ఫర్ అప్రూవల్ అని డిస్ట్రిక్ట్ అథారిటికి ఫార్వర్డ్ చేస్తే స్కూల్ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ సక్సెస్ అంటూ అప్లికేషన్ వస్తుందన్నారు. ఆతర్వాత జనరేట్ నాలెడ్జ్‌మెంట్ క్రియేట్ చేస్తే సరిపోతుందన్నారు. అప్ నాలెడ్జ్‌మెంట్ సేవ్ చేసి ప్రింట్ తీసుకుని స్కూల్ రికార్డుల్లో భద్రపరుచుకోవాలని కోరారు. జిల్లా అథారిటి ఆమోదం అయ్యాక వన్‌టైం రిజిస్ట్రేషన్‌లో పాఠశాల ఇచ్చిన మెయిల్ ఐడికి మెయిల్ వస్తుందన్నారు. ఆ మెయిల్‌లో పాఠశాల యూజర్ ఐడీ ఉంటుందని పేర్కొన్నారు. గత సంవత్సరం ఓటీఆర్ పూర్తి చేసుకుని యూజర్ ఐడీ పాస్‌వర్డ్ గుర్తు ఉన్నవారు నేరుగా నామినేషన్ చేయవచ్చని తెలిపారు. విజ్ఞానశాస్త్ర, సాంకేతిక రంగాలపై విద్యార్థులకు మక్కువ పెంచే విధంగా నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని కోరారు.

## ముగిసిన ఈ -లెర్నింగ్ శిక్షణ

**మంచిర్యాల రూరల్:** హాజీపూర్ మండలంలోని ముల్కల్ల గ్రామంలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని అధికారులకు ఈ నెల 17వ తేది ప్రారంభం అయిన ఈ-లెర్నింగ్ శిక్షణ మంగళవారం ముగిసింది. 17వ తేది ఈ-లెర్నింగ్ శిక్షణ కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ప్రారంభించి అధికారులకు శిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ శిక్షణలో 12 అంశాలకు సంబంధించి సాఫ్ట్ స్కిల్స్, ఆర్‌టీఐ, ఆఫీస్ ప్రొసీజర్స్, ఫైనాన్స్ ఎకౌంటింగ్‌పై శిక్షణ అందించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రేనింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన శిక్షణలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, గెజిటెడ్ హెడ్‌మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ

● మంచిర్యాల కలెక్టర్ ఆర్వీ కర్ణన్

**మంచిర్యాల క్రైం:** మట్టి విగ్రహాలతోనే పర్యావరణాన్ని పరిరక్షించవచ్చునని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వద్ద విగ్రహాల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు హరితహార గణపతులను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రసాయనాలతో చేసిన వినాయకులతో పర్యావరణానికి హాని కలుగుతుందని, పరిరక్షణకు అందరూ మట్టి విగ్రహాలను వాడాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. బెల్లంపల్లి, మంచిర్యాలలో 600 మట్టి విగ్రహాలతో పాటు ఒక మొక్కను జతచేసి హరిత గణపతులను ఈ నెల 24వ తేదీన ఉచితంగా పంపిణీచేయనున్నారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోగలరన్నారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్

ఈ కార్యక్రమంలో క్రీడా యువజన సంక్షేమ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్, కుమార్, పర్యనాలిటి డెవలప్‌మెంట్ సెంటర్ వ్యవస్థాపకులు డాక్టర్ కవిత హజాం, సేవా సంఘం అధ్యక్షులు ప్రవీణ్, చరణ్, రాజ్యలక్ష్మి, సాగరిక తదితరులు పాల్గొన్నారు.

## 'సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు'

**శ్రీరాంపూర్:** శ్రీరాంపూర్‌లోని జీఎం కార్యాలయం అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని ఇన్‌చార్జీ జీఎం పీవీ.సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం జీఎం కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేశారు. ఉదయం 9గంటలకే అన్ని విభాగాల్లో స్వయంగా వెళ్ళి ఉద్యోగులు, అధికారుల హాజరు పనితీరు, సమయ పాలనపై తెలుసుకున్నారు. ప్రతి ఉద్యోగి తప్పకుండా సమయ పాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని కోరారు. ఆలస్యమైనప్పుడు తప్పకుండా సంబంధిత అధికారి అనుమతి తీసుకోవాలన్నారు.

# ఏటేటా తగ్గుతున్న కార్మికులు

**● 2012లో 63,429 మంది ఓటర్లు ● 2017 జూలై నాటికి 55,376**

**(ఆంధ్రజ్యోతి-మంచిర్యాల)**

సింగరేణి కాలరీస్‌లో ఐదేళ్లలో ఓటర్ల సంఖ్య (కార్మికుల సంఖ్య) భారీగా తగ్గింది. 2012 జూన్ 28న జరిగిన గుర్తింపు ఎన్నికల్లో 63,429 మంది ఓటర్లు ఉండగా 2017, జూలై నాటికి 55,376కు పడిపోయింది. 2016-17 సంవత్సరాలలో 5,500 మంది కొత్తగా రిక్రూట్ కావడం వల్ల ఈ సంఖ్య అక్కడ ఉంది. మంచిర్యాల, కుమరంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో మొత్తం 55,376 మంది కార్మికులు 11 ఏరియాల్లో పని చేస్తున్నారు.

ఓటర్ల జాబితాను మరోసారి సరిచేసి ఈ నెల 30న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్, సింగరేణి ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంసుందర్ ప్రకటించనున్నారు.

**ప్రతిసారి ఎన్నికలు ఆలస్యం**

సింగరేణిలో ఇప్పటి వరకు ఐదుసార్లు ఎన్నికలు జరగగా మూడుసార్లు ఏఐటీయూసీ, ఒకసారి ఐఎన్‌టీయూసీ, మరోసారి టీబీజీకేఎస్‌లు విజయం సాధించాయి. 1998 సెప్టెంబర్ 14న జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించి రెండేళ్ల పాటు గుర్తింపు సంఘంగా ఉంది. తిరిగి 2000ల సంవత్సరం ఫిబ్రవరి 11న జరిగిన ఎన్నికల్లో విజయం సాధించింది. అప్పుడు యూనియన్ గుర్తింపు కాల పరిమితి రెండు సంవత్సరాలే ఉంది. కాగా 2003 మే 9న జరిగిన గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ విజయం సాధించింది. అప్పటికి గుర్తింపుసంఘం కాల పరిమితిని నాలుగు సంవత్సరాలకు పెంచారు. తిరిగి 2007 ఆగస్టు 10న జరిగిన ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించి నాలుగు సంవత్సరాలు అధికార సంఘంగా కొనసాగింది. 2012 జూన్ 28న జరిగిన ఎన్నికల్లో టీబీజీకేఎస్ విజయం సాధించింది.

సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు ప్రతిసారి అనుకున్న సమయానికి జరగడం లేదు. ప్రస్తుతం టీబీజీకేఎస్ జూన్ 2012 నుంచి అధికార సంఘంగా కొనసాగుతుండగా ఎన్నికలు 14 నెలలు ఆలస్యంగా జరుగుతున్నాయి. మరో వైపు మొదటిసారి ఐదు నెలలు, రెండోసారి మూడున్నర నెలలు, మూడోసారి మూడున్నర నెలలు, నాల్గవసారి 10 నెలలు ఆలస్యంగా ఎన్నికలు జరిగిన దాఖలాలున్నాయి.

## 'ట్రేడ్‌మెన్ల సమస్యల పరిష్కారానికి కృషి'


మాట్లాడుతున్న ఏఐటీయూసీ నేత శేషయ్య

**గోదావరిఖని:** గుర్తింపు ఎన్నికల్లో గెలిచిన వెంటనే సింగరేణిలో పని చేస్తున్న ట్రేడ్స్‌మెన్లు, ఈపీ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి డీ శేషయ్య, కేంద్ర ఉపాధ్యక్షుడు వేల్పుల నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక టీటీసీ కేంద్రంలో శిక్షణ పొందుతున్న ట్రేడ్స్‌మెన్, ఈపీ ఆపరేటర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేకసంవత్సరాలు పని చేసి అనారోగ్యరిత్యా అన్‌ఫిట్ అయిన ట్రేడ్స్‌మెన్‌లు, ఈపీ ఆపరేటర్లకు సుటబుల్ జాబు ఇవ్వకుండా వేతనాలు తగ్గించి జనరల్ మజ్దూర్‌లుగా ఇస్తున్నారని పేర్కొన్నారు. మైనింగ్ సిబ్బంది, ఓవర్‌మెన్, మైనింగ్ సర్దార్లను కూడా జనరల్ మజ్దూర్‌లుగా డీప్రమోట్ చేస్తున్నారని ఆరోపించారు. గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ వైఫల్యం చెందడం వల్ల ట్రేడ్స్‌మెన్లు నష్టపోతున్నారన్నారు. పదోన్నతుల విషయంలో అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## నాలుగు జాతీయ సంఘాల కూటమికి అవకాశం

**● చర్చలు జరుపుతున్న ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నేతలు**

**ఆంధ్రజ్యోతి,మంచిర్యాల:** గుర్తింపు ఎన్నికల్లో నాలుగు జాతీయ కార్మిక సంఘాల కూటమి ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికే జాతీయ స్థాయిలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీల నాయకులు సింగరేణి ఎన్నికల్లో కలిసి పనిచేయడానికి నిర్ణయించారు. సీఐటీయూ, బీఎంఎస్ నాయకులతో కూడా చర్చలు జరపాలని ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్‌ప్రసాద్‌లు భావిస్తున్నారు. హెచ్ఎంఎస్ మాత్రం ఒంటరిగా బరిలో దిగే అవకాశం ఉంది.

**సీఐటీయూ, బీఎంఎస్‌తోనూ మాట్లాడుతాం**
**-ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య**

ఐఎన్‌టీయూసీతో ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి. సీఐటీయూ, బీఎంఎస్ యూనియన్ నేతలతోనూ మాట్లాడతాం. అందరం ఒకే గుర్తుపై పోటీ చేస్తాం. జాతీయ కార్మిక సంఘాలు ఐక్యంగా ఉండాల్సిన సమయమిది. హెచ్ఎంఎస్ విముఖత వ్యక్తం చేస్తోంది. అయితే నాలుగు యూనియన్లు కలిసి ముందుకు వెళ్లే అవకాశం ఉంది.

## 'సమస్యల పరిష్కారంలో గుర్తింపుసంఘం విఫలం'

**మందమర్రి:** సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి సాధనలో కార్మికులతో పాటు కీలక పాత్ర పోషిస్తున్న ట్రేడ్స్‌మెన్‌గా సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపుసంఘం దారుణంగా విఫలమైందని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి శేషయ్య ధ్వజమెత్తారు. మంగళవారం సాయంత్రం 7 గంటలకు స్థానిక ఏఐటీయూసీ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ఏరియా ట్రేడ్స్‌మెన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్తింపు సంఘంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో తాము గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు మాత్రమే సాధించి పెట్టిన హక్కులే కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ట్రేడ్స్‌మెన్‌లు వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. సింగరేణిలో యాంత్రీకరణ పెరిగిన నేపథ్యంలో ట్రేడ్స్‌మెన్‌పై పని భారం పెరుగుతుందని, ప్రమోషన్ విధానం కూడా పెంచాలన్నారు. గతంలో ట్రేడ్స్‌మెన్‌లకు రద్దు చేసినటువంటి హెల్పర్‌లను పునరుద్ధరించాలన్నారు. అండర్‌గ్రౌండ్‌లో పని చేస్తున్న ఫిట్టర్‌లు, ఎలక్ట్రీషన్‌లు అనారోగ్యం దృష్ట్యా అండర్‌గ్రౌండ్‌కు అన్‌ఫిట్ అయితే సూటబుల్ జాబులు ఇవ్వాలన్నారు. అండర్ గ్రౌండ్ నుంచి ఓపన్‌కాస్టులకు వెళ్లే ట్రేడ్స్‌మెన్స్‌కు ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు. ఎలక్ట్రికల్, మెకానికల్ సూపర్‌వైజర్లకు అలవెన్సులు ఇవ్వాలని పేర్కొన్నారు.

ఫిట్టర్‌లకు, ఎలక్ట్రీషన్‌లకు గనుల్లో పక్కా పని స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితులు వస్తున్నాయన్నారు. వారికి పని స్థలాలను కేటాయించాలని తెలిపారు. వీరి సమస్యలకు సంబంధించి అలుపెరుగని పోరాటాలు చేస్తుంది తామే అన్నారు. సింగరేణి లో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తామనే దీమాను ఆయన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రయోజనాలే ప్రధాన ధ్యేయంగా పని చేస్తుంది తమ యూనియన్ అన్నారు. కార్మికులంతా సంఘటితంగా ఉండి తమ యూనియన్‌కు అండగా నిలిస్తే రానున్న బావి తరాల కార్మికుల భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ కేంద్ర కమిటి నాయకులు చిప్ప నర్సయ్య, పీ సుధర్శన్, ట్రేడ్స్‌మెన్ నాయకుడు రాందాస్, వెంకటస్వామి, సలేంద్ర సత్యనారాయణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 19 నుంచి కాంట్రాక్టు కార్మికులకు పెంచిన వేతనాలు అమలు


మాట్లాడుతున్న కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ ఆవుల గోవర్ధన్

**జైపూర్:** కాంట్రాక్టు కార్మికులకు జనవరి 19 నుంచి సవరించిన వేతనాలు అమలు చేయాల్సి వుందని కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ ఆవుల గోవర్ధన్ పేర్కొన్నారు. మంగళవారం పెగడపల్లి సింగరేణి విద్యుత్ ప్లాంట్‌ను సందర్శించిన ఆయన ప్లాంట్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టు కార్మికుల పూర్తి బాధ్యత సింగరేణిదేనని గోవర్ధన్ పేర్కొన్నారు. ప్రతి నెల 10 లోపు కార్మికులకు వేతనాలు అందేవిధంగా యాజమాన్యం చొరవ చూపాలని తెలిపారు. కాంట్రాక్టు కార్మికుడి బ్యాంకు ఖాతాలోకి నేరుగా జీతం సొమ్ము చేరే విధంగా చూడాలన్నారు. జీతానికి సంబంధించి పే స్లిప్ ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వేతనాల చెల్లింపుల్లో అవకతవకలు, పనుల నిర్వహణలో ఇబ్బందులు గురించి అడిగారు. అనంతరం పవర్‌ప్లాంట్ సైటాపీస్‌లో ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్‌కుమార్ సూర్, ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ రాజేశ్‌లను కలిసి ప్లాంట్‌కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి పులి రాజిరెడ్డి, జాతీయ కమిటీ సభ్యులు భట్టాచార్య, సింగరేణి వర్కింగ్ ప్రెసిడెంట్ భూర్ల లక్ష్మినారాయణ, బీజేపీ దళితమోర్చా రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుగు.. పొరుగు..

### స్వచ్ఛ్ పఖ్వాడపై అవగాహన

**భూపాలపల్లిటౌన్:** స్వచ్ఛ పఖ్వాడపై మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమం సేవా సమితి ఆధ్వర్యంలో సీఆర్‌క్లబ్‌లో జరుగగా ముఖ్యఅతిధిగా పర్సనల్ మేనేజర్ ఎం.రాజేంద్రకుమార్ హాజరై ప్రసంగించారు. స్వచ్ఛ పఖ్‌వాడలో అన్ని ఏరియాల్లో కంటే భూపాలపల్లిని మొదటి స్థానంలో ఉంచాలని చెప్పారు. ఇందులో భాగంగా గృహిణులు ఇంటి శుభ్రత, పరిసరాల పరిశుభ్రత ఎలా ఉంచాలో పలు సూచనలు ఇచ్చారు. అలాగే పచ్చధనంతో కాలనీలు కలకలలాడాలని చెప్పారు. ఈ పఖ్‌వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఏ సహాయం కావాలని అడిగిన అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీవైసీఎంవో మేరికుమారి హాజరై ఆరోగ్య సూత్రాలను చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ పీవో తిరుపతి, సంక్షేమ అధికారి మదార్‌సాహెబ్ ఉన్నారు.

## 'మెడికల్‌బోర్డు పేరిట కార్మికులతో చెలగాటం'

**మంథని(రామగిరి):** మెడికల్‌బోర్డు పేరిటా కార్మికుల జీవితాలతో సింగరేణి యాజమాన్యం చెలాగటం ఆడుతుందని ఏఐటీయుసీ ఆర్జీ-3 బ్రాంచీ సెక్రటరీ వై. విరావు ఆరోపించారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా 120 మంది, కేవలంలో ఆర్జీ-3 డివిజన్‌లో 16 మంది సంవత్సరాల తరబడి మెడికల్‌బోర్డుల చుట్టూ అన్‌ఫిట్ కోసం ప్రదక్షిణాలు చేస్తున్నారని విమర్శించారు. వెంటనే మెడికల్ అన్‌ఫిట్ కార్మికులను ఆదుకోవాల్సిన భాధ్యత సంస్థపై ఉందన్నారు. ఈ సమావేశంలో నాయకులు జూపాక రాంచందర్, సారా రమణయ్య, నరేష్, అడ్లూరి రాజయ్య, బెజ్జంకి వీరాచారిలు పాల్గొన్నారు.

## నాణ్యత పేరుతో ఇన్సెంటివ్స్ ఎగవేత

**శ్రీరాంపూర్:** శ్రీరాంపూర్‌లోని ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులో నాణ్యత పేరుతో మూడు నెలలుగా ఇన్సెంటివ్ చెల్లించకుండా కార్మికులకు ఆర్థిక నష్టం చేస్తున్నారని టీబీజీకేఎస్ కేంద్ర కమిటి నాయకుడు మంద మల్లారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఓసీపీలో ఉత్పత్తి లక్ష్యాలు సాధిస్తున్నప్పటికి కనీసం 85శాతం నాణ్యత గ్రేడ్ రావడం లేదని తప్పుడు రిపోర్టులు ఇస్తూ ఇన్సెంటివ్ రాకుండా చేస్తున్నారని ఆరోపించారు.

## 'కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం'



మాట్లాడుతున్న సీఐటీయూ కార్యదర్శి ఎస్ఎస్‌బేగ్

**మంథని(రామగిరి):** కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని సీఐటీయూ ఆల్ఇండియా కార్యదర్శి ఎస్.ఎస్.బేగ్ అన్నారు. మంగళవారం ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీ కమ్యూనిటీ హాల్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న సీఐటీయూ రాష్ట్ర మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి వేదికైన జేబీసీసీఐ నుంచి సింగరేణి సంస్థను విడదీయాలనే కుట్రను భగ్నం చేసి తిరిగి సాధించామన్నారు. సకల జనుల సమ్మె వేతనాల్లో తప్పుడు లెక్కలు వెలికితీసి దాదాపు పది వేల మందిలో 3,500 మంది కార్మికులకు న్యాయం చేసిన ఘనత సీఐటీయుకే దక్కిందన్నారు. మెరుగైన 10వ వేతన ఒప్పందం అమలుకు కృషి చేస్తున్నామన్నారు. సీఎమ్‌పీఎఫ్‌ను ఈపీఎఫ్‌లో వీలినం చేయాడంతో జరిగే నష్టం వివరించడంతో సీఐటీయు ప్రముఖ పాత్రను పోషించందన్నారు. ఎలాంటి అధికారం లేకున్న కార్మికుల పక్షాన నిల్చున్న ఏకైక సంఘం సీఐటీయు యూనియన్‌గా అభివర్ణించారు. కార్మికులు ఐక్యంగా ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సభలో రాష్ట్ర నాయకులు రాజారావు, రాజారెడ్డి, మధు, మందా నర్సింహారావు, సాయిబాబు,బేగ్, ఆర్జీ-3 కార్యదర్శి కొంరయ్య, నాయకులు ప్రభాకర్,కుమార్, సీహెచ్ ఎల్లయ్య, సుధాకర్, ఎండి పాషా,విజయ్‌కుమార్, తిరుమలయ్య పాల్గొన్నారు.

## 'టీబీజీకేఎస్‌కు గుణపాఠం తప్పదు'

**యైటింక్లయిన్‌కాలనీ:** కార్మికుల సమస్యలను పట్టించుకోని టీబీజీకేఎస్‌కు గుణపాఠం తప్పదని హెచ్ఎంఎస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు దశరథం పేర్కొన్నారు. మంగళవారం ఓసీపీ-3 కృషిభవన్‌లో జరిగిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికులపై అధికారుల వేధింపులను అడ్డుకోలేక పోయారని, యాజమాన్యంకు అనుకూలంగా వ్యవహరించి కార్మికులకు అన్యాయం తలపెట్టినట్టు ఆరోపించారు. ఓసీపీ-3 బేస్‌వర్క్ షాప్‌లో గేట్లు మూసివేసి నిర్బంధ పనులు చేయిస్తే అడ్డుకున్నట్టు, ప్రతిగా రియాజ్‌పై యాజమాన్యం అట్రాసిటీ కేసు నమోదు చేయించినట్టు తెలిపారు. కార్మికుల సమస్యలపై ఏనాడూ స్పందించని ప్రజాప్రతినిధులు ఎన్నికల వేళ గనుల పైకి వచ్చి మాయమాటలు చెప్తే నమ్మవద్దని సూచించారు. ఈగేట్‌మీటింగ్‌లో వీరస్వామి, మదునయ్య, గోపాల్‌రెడ్డి, రామయ్య, సోమయాజులు, పినకాశిమొగిలితోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## 'బ్యాంకింగ్ వ్యవస్థలో ప్రజావ్యతిరేక సంస్కరణలు వద్దు'

**మంచిర్యాల క్రైం:** బ్యాంకింగ్ వ్యవస్థలో ప్రజావ్యతిరేక సంస్కరణలను వెంటనే నిలిపివేయాలనీ, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని బ్యాంకు ఉద్యోగులు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా జిల్లాలోని బ్యాంకులన్నీ మంగళ వారం మూతపడగా, సిబ్బంది ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలో ఎస్బీఐ ఉద్యోగుల రీజనల్ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి, బ్యాంకుల్లో అధికంగా వసూలు చేస్తున్న అనవసర చార్జీలను వెంటనే రద్దుచేయాలన్నారు. రుణ ఎగవేతదారులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భిక్షపతి, బ్యాంకు సిబ్బంది వెంకటేశ్, వెంకటరమణ, రాజు, తదితరులు పాల్గొన్నారు. ఒకరోజు సమ్మె జిల్లావ్యాప్తంగా విజయవంతం కాగా, అన్ని రకాల బ్యాంకు లావాదేవీలు స్తంభించాయి.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కర్ణన్

## ప్రణాళికాబద్ధంగా చదివితే అనుకున్న లక్ష్యం

**-సివిల్స్, గ్రూప్స్ అభ్యర్థులతో కలెక్టర్**

**మంచిర్యాల టౌన్:** ప్రణాళికాబద్ధంగా చదివితే అనుకున్న లక్ష్యం చేరుకోగలరని సివిల్స్, గ్రూప్స్ అభ్యర్థులకు కలెక్టర్ ఆర్వీ కర్ణన్ దిశానిర్దేశం చేశారు. జిల్లాకేంద్రంలోని ఎఫ్సీఏ ఫంక్షన్ హాల్లో మంగళవారం పోటీపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహించగా, కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్,డిగ్రీ స్థాయిలోనే ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలని సూచించారు. అభ్యర్థులకు అవసరమైన స్టడీమెటీరియల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టడీ సెంటర్లో అందుబాటులో ఉందని చెప్పారు. నిర్మల్ అసిస్టెంట్ కలెక్టర్ వి క్రాంతి మాట్లాడుతూ, అభ్యర్థులు ప్రతి రోజూ దినపత్రికలను చదవాలని చెప్పారు. ఈ సదస్సులో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, డీఐఈఓ బీనారాణి, మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రచన, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

## 'అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలి'

**మంచిర్యాల టౌన్:** జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఐజేయూ అనుబంధ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీయూడబ్ల్యూ) సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట పాత్రికేయులు ఆమరణ దీక్ష చేపట్టారు. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రూపిరెడ్డి ప్రకాష్‌రెడ్డి ఆమరణ దీక్షకు పూనుకోగా, సీనియర్ జర్నలిస్ట్ ఎండీ మునీర్ ప్రారంభించారు. దీక్షకు టీయూడబ్ల్యూజేతోపాటు ఇతర సంఘాల నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ డీపీఆర్వో నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో అక్రిడిటేషన్లు ఇంత వరకు జారీ కాలేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్పందించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులతోపాటు హెల్త్ కార్డులు, డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షకు టీఆర్ఎస్, బీజేపీ నాయకులు మద్దతు ప్రకటించారు. సమస్య పరిష్కారానికి స్థానిక ఆర్డీఓ శ్యామలాదేవి, డీపీఆర్వో సంపత్‌కుమార్ ద్వారా కలెక్టర్ హామీ ఇవ్వడంతో జర్నలిస్టులు దీక్ష విరమించారు.


నిరాహార దీక్షలో కూర్చున్న జర్నలిస్టులు

# మద్యంపై సమర సన్నాహం

**నస్పూర్:** జిల్లాలో మద్యానికి బానిసై వేలాది కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. మద్యం మత్తులో హత్యలు, ఆత్మహత్యలు, ఇతరత్రా అసాంఘిక కార్యకలాపాలకు లెక్కలేదు. తాగి వాహనాలు నడపడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏటా పెద్దసంఖ్యలో జిల్లావాసులు మృతిచెందుతుండగా, వందలాది మంది గాయాలపాలవుతున్నారు. జనావాసాల్లో మద్యం దుకాణాల వల్ల మందుబాబుల ఆగడాలు శ్రుతిమించుతున్నాయి. మహిళలు పట్టపగలు కూడా ఆయా దారుల్లో నడిచి వెళ్లలేని దుస్థితి ఉన్నది. ఈ క్రమంలో జిల్లా మహిళాలోకం మద్యంపై పోరాటానికి సిద్ధమవుతున్నది.

**● ఉద్యమానికి శ్రీకారం..**

రహదారుల వెంట, జనావాసాల్లోని దుకాణాలను వెంటనే ఎత్తివేయాలనీ, దశలవారీగా మద్యంపై నిషేధం అమలుచేయాలనే డిమాండ్‌తో జిల్లాలో ఉద్యమం పురుడుపోసుకుంటున్నది. పీఓడబ్ల్యూ, చైతన్య మహిళా సంఘం, సీపీఎం, సీపీఐ మహిళా విభాగాల ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనకు రంగం సిద్ధమైంది. త్వరలో సంబంధిత అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడం, స్పందించకపోతే ధర్నాలు, దుకాణాల ఎదుట బైఠాయింపులు, ఎక్సైజ్ కార్యాలయాల ముట్టడి తదితర మార్గాల్లో ప్రభుత్వానికి నిరసన తెలపాలని నిర్ణయించుకున్నాయి. పనిలో పనిగా మద్యపానం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో చైతన్యయాత్రలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలో చెన్నూరు నుంచి లక్షెట్టిపేట వరకు, మంచిర్యాల నుంచి బెల్లంపల్లి వరకు ప్రధాన రహదారుల వెంట ఎక్కడ కూడా మద్యం షాపులు ఉండకూడదని ఆయా సంఘాలు తేల్చిచెబుతున్నాయి. ఈమేరకు వాటి బాధ్యులు ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించి ఆందోళన వ్యూహాన్ని రూపొందించారు.


మంచిర్యాల ప్రాంతంలో జనావాసాల నడుమ మద్యం దుకాణం

**● ఇంత అన్యాయమా?**

ప్రభుత్వం మద్యం వ్యాపారాన్ని కేవలం ఆదాయ వనరుగానే చూస్తున్నదనీ, ఈ క్రమంలో తన బాధ్యతను విస్మరిస్తున్నదని మహిళా సంఘాలు విమర్శిస్తున్నాయి. మద్యం అమ్మకాలను పెంచుకునేందుకు సర్కారు అడ్డదారులు తొక్కుతున్నదనీ, గుడుంబా తయారీదారుల ఉపాధి దెబ్బతీసి, జనాలతో ఆంగ్ల మద్యాన్ని వీలైనంత ఎక్కువగా తాగించడమే పనిగా పెట్టుకున్నదనీ, ఇది నైతికంగా ఎంతమాత్రం సరికాదని ఆయా సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. డ్రగ్స్ మత్తు వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి చెబుతున్న ప్రభుత్వం, మద్యం తాగడం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు ఎందుకు అవగాహన కల్పించడం లేదని నిలదీస్తున్నాయి.

**● దశలవారీగా ఆందోళన**

**-మంగ, ప్రగతిశీల మహిళా సంఘం, జిల్లా ప్రధాన కార్యదర్శి, మంచిర్యాల**



రోడ్ల పక్కన, జనావాసాల మధ్య ఉన్న మద్యం షాపులను వెంటనే దూరంగా తరలించాలి. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా అభ్యంతరం లేని ప్రాంతాల్లో మాత్రమే వైన్స్ ఏర్పాటు చేయాలి. గీత కార్మికుల జీవితాలను మెరుగుపరిచేందుకు ప్రకృతి సిద్ధమైన తెల్లకల్లు అమ్మకాలను ప్రోత్సహించాలి. గు డుంబా తయారీదారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి. దశలవారీగా మద్యపాన నిషేధాన్ని అమలుచేయాలి.

# జాగను మింగి జబర్దస్తీ!

- **అమాయక దళితున్ని ముంచిన భూబకాసురుడు**
- **37 ఎకరాల భూమి కబ్జా.. సోలార్ ప్లాంట్‌కు విక్రయం**

**(ఆంధ్రజ్యోతి-మంచిర్యాల)**

జిల్లాలో భూకబ్జాలకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. భూయజమానులకు తెలియకుండానే స్వాహా చేయడం పరిపాటిగా మారింది. అడ్డుకోవాల్సిన అధికారులు, అక్రమార్కులకు అండగా నిలుస్తుండగా, బాధితుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. సింగరేణి రిటైర్డ్ కార్మికుడు శంకరయ్య ఉదంతమే ఇందుకు నిదర్శనం. ఈ సందర్భంగా బాధితుడు 'ఆంధ్రజ్యోతి'తో వెల్లబోసుకున్న గోడు ఆయన మాటల్లోనే..

'నా పేరు ఆవునూరి శంకరయ్య. సింగరేణిలో పనిచేసిన రిటైరయ్యాను. ఇన్నేళ్లు కష్టపడి సంపాదించిన మొత్తంతో మందమర్రిశివారులోని నాగ్‌పూర్-హైదరాబాద్ రహదారి పక్కన 37 ఎకరాల 25 గుంటలు కొనుగోలుచేశాను. సర్వేనెం. 103/15లోని 8.23 ఎకరాలు, సర్వేనంబర్ 103/16లోని 7 ఎకరాలు, సర్వే నంబర్ 103/17లోని 8.35 ఎకరాలు, 103/21లో 13.7 ఎకరాలను పట్టాదారులైన సాజహాన్ బేగం నుంచి కొని, 2014 ఫిబ్రవరి2న రిజిస్ట్రేషన్ చేసుకున్నాను. ఈమేరకు దస్తావేజు నెం.553/2014 ద్వారా నా పేరిట మార్పిడి జరిగింది. రెవెన్యూ రికార్డుల్లోనూ నా పేరు నమోదైంది. పట్టాదారు పుస్తకం, టైటిల్‌డీడ్ కూడా జారీ చేశారు. దీంతో భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి, బోరు కూడా వేయించి, 626 మామిడి మొక్కలు నాటాను. అందుగులపేట గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని కాపాలాదారుగా పెట్టుకున్నాను. కానీ నాకు తెలియకుండానే ఓ రాజకీయనాయకుడు నా 37 ఎకరాలనూ ఆక్రమించాడు. రెవెన్యూ అధికారులను లోబరుచుకొని ఫిబ్రవరి 13, 2017న తన పేరిట మార్పిడి చేసుకున్నాడు. మామిడి తోటను ధ్వంసం చేసి, సోలార్ ప్లాంట్‌కు అమ్మేశాడు. ఇదేమిటని నిలదీస్తే నాపైనా, నా కొడుకు సుమన్‌పైనా మందమర్రి పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టించాడు. నేనే ఫోర్జరీ సంతకాల ద్వారా భూమిని అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నానని ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్సై మమ్మల్ని స్టేషన్‌కు పిలిపించి, బెదిరించాడు. లక్ష రూపాయలు ఇస్తే సెటిల్ చేస్తానని గోదావరిఖనికి చెందిన ఓ మధ్యవర్తి ద్వారా లక్ష రూపాయలు వసూలు చేశాడు. ఎస్సైకి మేమే స్వయంగా రూ.60వేలు ఇచ్చాం. మిగిలిన రూ.40వేలను మధ్యవర్తి అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేశాం. ఇందుకు సంబంధించి రుజువులు కూడా ఉన్నాయి. అదే రాజకీయనాయకుడు అందుగుల పేట శివారులో ఇలాగే 194 ఎకరాలు స్వాహా చేశాడు. అధికారులు, పోలీసులు ఆయనకు సహకరించి, బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. నా వద్ద అన్నిరకాల డాక్యుమెంట్లు ఉన్నాయి. ఉన్నతాధికారులు స్పందించి, నాకు న్యాయం చేయాలె. నా కొడుకుపై పెట్టిన కేసును ఎత్తేయాలె..' అంటూ శంకరయ్య కన్నీటిపర్యంతమయ్యాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, శంకరయ్య భూమికి సంబంధించి వాస్తవాలను వెలికితీసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


మందమర్రిలో శంకరయ్యదిగా చెబుతున్న భూమి, ఇన్‌సెట్‌లో శంకరయ్య


మందమర్రి శివారులో సోలార్ ప్లాంట్ పనులు


శిథిలావస్థలో పోస్టాఫీస్ కార్యాలయ భవనం


కూలిపోయే స్థితిలో ఉర్దూ మీడియం కస్తూర్బా గాంధీ పాఠశాల


పగుళ్లు తేలిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం

# ఎప్పుడు కూలునో ఎవరికెరుక!

**భైంసా:** జిల్లాలోని వివిధ పట్టణాలు, గ్రామాల్లో పలు పురాతన భవనాలు, పెంకుటిళ్లు శిథిలావస్థకు చేరాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఏ ఇల్లు ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఏదైనా ప్రమాదం జరగకముందే అధికారులు రంగంలోకి దిగి, శిథిల గృహాలను


ప్రమాదకరంగా మారిన ఉన్నత పాఠశాల భవనం

- శిథిలావస్థలో భవనాలు
- వర్షాలతో పొంచి ఉన్న ముప్పు
- నిర్మల్ జిల్లాలో 100కు పైగా శిథిల భవనాల గుర్తింపు
- చోద్యం చూస్తున్న అధికారులు

కూల్చివేయాల్సిన అవసరముంది. ఈమేరకు ఇప్పటికే మున్సిపల్ శాఖ, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, నగరపంచాయతీలకు ఆదేశాలు జారీ చేసినా, అధికారయంత్రాంగం చోద్యం చూస్తున్న తీరు విమర్శలకు తావిస్తున్నది.

## ● రెండు పట్టణాల్లో 100కు పైగా భవనాల గుర్తింపు

గతేడాది ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు జిల్లాలోని నిర్మల్, భైంసా పట్టణాల్లో దాదాపు 100కు పైగా శిథిలమైన భవనాలు, నివాస గృహాలను గుర్తించారు. ఇందులో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన, ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన భవనాలు, పెంకుటిళ్లు ఉన్నాయి. భైంసా పట్టణ పరిధిలో 37 భవనాలు శిథిలావస్థకు చేరి, ప్రమాదకరంగా మారినట్లు మున్సిపల్ అధికారులు తేల్చి, యజమానులకు నోటీసులు జారీచేశారు. వారి నుంచి ఎలాంటి స్పందనా లేదు. అధికారులు కూల్చివేయాలంటే, ఆయా భవనాల నాణ్యతను మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించి ధ్రువీకరణపత్రం జారీ చేయాలి. కానీ ఈ విషయంలో తాత్సారం చేయడం వల్ల ప్రక్రియ ముందుకు సాగడం లేదు.

### త్వరలోనే చర్యలు

**- ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్, భైంసా**

భైంసాలో శిథిలావస్థకు చేరిన 37 భవనాలను ఇప్ప టికే గుర్తించాం. ఇంజినీరింగ్ అధికారుల ద్వారా వాటి నాణ్యత నిర్ధారిస్తాం. ఆ తర్వాతే తదుపరి చర్య లు తీసుకుంటాం. ఈలోపు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆయా యజమానులకు నోటీసులు జారీచేశాం.

## రైలు ప్రయాణికుల కోసం
# టోల్‌ఫ్రీ నెం 182

**రామకృష్ణాపూర్:** కొన్నాళ్లుగా రైళ్లలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికి తోడు దొంగ తనాలు, ఆకతాయిల ఆగడాలు పెరిగిపోవడంతో రైలు ప్రయాణం అంటేనే సామాన్యుల వెన్నులో వణుకుపుడుతున్నది. ఇలాంటి ఫిర్యాదుల నేప థ్యంలో తాజాగా రైల్వేశాఖ రంగంలోకి దిగింది. ప్రత్యేకంగా టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేసింది. రైలులో ప్రయాణిస్తున్నప్పుడు ఆగంతుకులు బోగి లోకి చొరబడ్డా, బంగారం, నగదు ఎత్తుకెళ్లినా, తోటి ప్రయాణికులు పేకాడుతూ, మద్యం సేవిస్తూ



మీకు ఇబ్బంది కలిగించినా, రైలు లోంచి ఎవరైనా ప్రమాదవశాత్తూ కింద పడిపోయినా, ఎవరికైనా వైద్యసహాయం అవసరమైనా ఇన్నాళ్లూ ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలిసేది కాదు. తాజాగా ఇలాంటి ఫిర్యాదులు స్వీకరించి, తక్షణం సాయం చేసేందుకు రైల్వే శాఖ 182 టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పా టుచేసింది. ఈ ఉచిత కాల్ సదుపాయం ద్వారా మీ సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్ల వచ్చు. ఒకవేళ ఫోన్ చేసి మాట్లాడే పరిస్థితి లేకుంటే సమస్య గురించి ఎస్ఎంఎస్ రూపంలో గానీ, వాట్సాప్ ద్వారాగానీ 9701373722 నంబర్‌కు మెస్సేజ్ కూడా పెట్టవచ్చు. ఈ మెస్సేజ్ అందగానే కంట్రోల్ రూంలో ఉన్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్) సిబ్బంది అప్రమత్తమై, తదుపరి రైలు ఆగే స్టేషన్‌లోని సిబ్బందినిగానీ, రైలులోనే విధులు నిర్వహిస్తున్న సిబ్బందినిగానీ పంపి, మీకు సాయం అందిసారు.


హాకీ ఆడుతున్న రవి కుమార్

# క్రీడల్లో రవికిరణం

**ఆయనో సింగరేణి కార్మికుడు. విధి ధర్మాన్ని నిర్వర్తిస్తూనే వివిధ ఆటల్లోనూ సత్తా చాటుతున్నాడు. పాల్గొన్న ప్రతిపోటీలోనూ పతకం సాధించడం ఆయన స్పెషాలిటీ. ఏరియా స్థాయిలో ఇప్పటికే ఆరుసార్లు చాంపియన్‌షిప్ గెలుచుకున్నాడు. ఈ క్రమంలో పనిచేస్తున్న సంస్థకు, జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తున్నాడు.**

◆ మందమర్రి

- సింగరేణి కార్మికుడి సత్తా
- ఏరియా స్థాయిలో ఆరుసార్లు చాంపియన్‌షిప్
- అన్ని ఆటల్లోనూ ప్రతిభ

మందమర్రి ఏరియాలో కోల్ శాంప్లింగ్ మజ్దూర్‌గా పని చేస్తున్న అంగోతి రవికుమార్ అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, క్రికెట్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలింగ్ త్రో తదితర క్రీడల్లో సత్తాచాటుతూ సింగరేణికి వన్నెతెస్తున్నాడు. 2007లో ఉద్యోగంలో చేరిన ఈ యువ క్రీడాకారుడు ఇప్పటి వరకు ఆరుసార్లు ఏరియా చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నాడు. 2009 నుంచి వరుసగా రవికుమార్ ఈ ఘనత సాధిస్తున్నాడు. పలుమార్లు


కోల్ ఇండియా పోటీల్లో కాంస్య పతకం అందుకుంటున్న రవికుమార్

కోల్‌ఇండియా పోటీల్లో పాల్గొని, సింగరేణి కీర్తి పతాకాన్ని ఎగరేశాడు. భూపాలపల్లి ఏరియాలో జరిగిన కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్‌లో ట్రిపుల్ జంప్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు. ఏ ఆట ఆడినా తన జట్టును గెలిపించడమే ధ్యేయంగా రవికుమార్ పట్టుదలతో కృషిచేస్తాడు.

## ● మిగతా కార్మికులకు భిన్నంగా..

మిగతా కార్మికులకు భిన్నంగా రవికుమార్ క్రీడలపై శ్రద్ధాసక్తులు కనబరుస్తున్నాడు. చాలామంది క్రీడల్లో రాణించినా, కొలువులో చేరాక వాటి ఊసే మరచిపోతుంటారు. కానీ రవికుమార్, ఓవైపు వృత్తిధర్మాన్ని నిర్వహిస్తూనే మరోవైపు క్రీడల్లో సత్తా చాటుతుండడం విశేషం. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం క్రీడలు సాధన చేస్తుంటాడు. ఎప్పుడూ ఫిట్‌నెస్‌తో ఉండడం రవికుమార్ ప్రత్యేకత. చాలా మంది క్రీడాకారులు ఒకటి, రెండు ఆటలకే పరిమితమవుతుంటారు. కానీ రవికుమార్ లెక్కలేనన్ని క్రీడల్లో రాణిస్తూ సింగరేణికీ, జిల్లాకు పేరుతెస్తున్నాడు. ఈక్రమంలో జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాల్లోనూ అనేక బహుమతులు సాధించాడు. జాతీయ స్థాయి పోటీల్లో


ప్రభుత్వ విప్‌తో రవికుమార్

రాణించడమే తన లక్ష్యమని చెబుతున్న రవికుమార్, ఆ దిశగా విజయవంతమవ్వాలని ఆశిద్దాం.

## ● సింగరేణి అధికారుల ప్రోత్సాహం వల్లే..

సింగరేణి అధికారులు, తోటి కార్మికులు అందిస్తున్న ప్రోత్సాహం వల్లే క్రీడల్లో రాణించగలుగుతున్నాను. విద్యార్థి దశ నుంచే నాకు ఆటలంటే ఇష్టం. అన్ని క్రీడల్లోనూ ప్రావీణ్యం ఉంది. అందువల్ల ప్రతిరోజూ వివిధ అంశాల్లో సాధన చేస్తుంటాను. అథ్లెటిక్స్‌కు సంబంధించి 800, 200,1500 400, ట్రిపుల్ జంప్ అంశాల్లో ఎప్పుడూ మొదటి స్థానంలో నిలవాలనేది నా ఆకాంక్ష. మరో పదేళ్ల వరకు ఆటలు ఆడుతాను. క్రీడలతో శారీరక దారుఢ్యం, ఆరోగ్యం పెంపొందుతాయి.


రవికుమార్‌ను సన్మానిస్తున్న మందమర్రి ఏరియా జీఎం


ఆసుపత్రి పక్కనే మొక్కలు


# అదిరిందయ్యా.. 'చంద్రం'...!!

**అది కాగజ్‌నగర్ పట్టణంలోనే పేరుగాంచిన ఆసుపత్రి. దాని పక్కన ఖాళీగా ఉన్న ఎకరా స్థలం, సేంద్రియ సేద్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఎస్పీఎం మిల్లులో పనిచేసి ఖాళీగా ఉంటున్న చంద్రయ్య అనే కార్మికుడు, కర్షకుడి అవతారం ఎత్తి, వివిధ రకాల కూరగాయలు, పండ్లు, పూలు పండిస్తున్నాడు. పూర్తిగా ప్రకృతి విధానంలో సాగుచేస్తున్న ఆయన, పురుగుల ఏరివేతకు అవలంబిస్తున్న విధానం ఎందరినో ఆలోచింపజేస్తున్నది.**

◆ కాగజ్‌నగర్

- కాగజ్‌నగర్ పట్టణం నడిబొడ్డున సేంద్రియ సాగు
- విభిన్న రకాల కూరగాయలు, పండ్ల మొక్కల పెంపకం
- పురుగుల ఏరివేతకు పక్షుల సాయం

కాగజ్‌నగర్ పట్టణంలోని చెక్‌పోస్టు సమీపంలో ఉండే మణికంఠ నర్సింగ్ హోంలో ఎకరా స్థలం ఖాళీగా ఉంది. ఇందులో సేంద్రియ పద్ధతిలో పూలు, కూరగాయలు, పండ్ల మొక్కలు పెంచితే బాగుంటుందని చంద్రయ్య ఆలోచించాడు. అనుకున్నదే తడువుగా యజమానిని కలిసి మాట్లాడాడు. ఆయన ఒప్పుకోవడంతో మేలు రకం విత్తనాలు, మొక్కలను తెచ్చి నాటాడు. వంకాయ, కాకర, బీరకాయలాంటి కూరగాయాలతో పాటు కరివేప ఇతర ఆకుకూరలు, మామడి, జామలాంటి పండ్ల మొక్కలు, మందారం, రాత్రిరాణి, అర్కిల్, నూరువారాల పూలు లాంటి ఎన్నో మొక్కలను పెంచుతున్నాడు.


చంద్రయ్య

## ● పురుగుల వేట..

సేంద్రియ వ్యవసాయం చేస్తున్న చంద్రయ్య, పురుగులను చంపేందుకు వినూత్న పద్ధతులు అవలంబిస్తున్నాడు. తోటలోని ఓ ప్రాంతంలో పక్షుల కోసం రోజూ ధాన్యం, ఇతరత్రా దాణావేయసాగాడు. దీంతో వందలాదిగా పక్షులు తరలిరావడం మొదలైంది. అవి కాస్తా మొక్కలు, చెట్ల మీది పురుగులను సైతం ఏరుకుతినడం ప్రారంభించా యి. దీంతో చీడపీడల సమస్య దూరమైంది.

## ● చాలా సంతోషంగా ఉంది..

**- చంద్రయ్య, కాగజ్‌నగర్**

నేను గతంలో ఎస్పీఎం మిల్లులో పని చేశాను. మూతపడడంతో ఖాళీగా ఉంటున్నాను. మణికంఠ నర్సింగ్ హోంలో ఎకరా స్థలం ఖాళీగా ఉంది. దీంతో సేంద్రియ పద్ధతిలో వివిధ పంటలు సాగుచేయాలనే ఆలోచన వచ్చింది. వెంటనే యజమానితో మాట్లాడి, వివిధ పంటలు వేశాను. సేంద్రియ ఎరువులు వాడడం వల్ల నాణ్యమైన పండ్లు, కూరగాయలు చేతికి వస్తున్నాయి. వీటిపై పురుగులను తొలిదశలోనే పక్షులు తినేస్తున్నాయి. రెండేళ్ల నుంచి ఇదే విధానాన్ని అవలంబిస్తున్నాను.




వివిధ రకాల పూల మొక్కలు

# మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

## మెంటల్ ఎబిలిటీ

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

| | | |
|---|---|---|
| L[illegible] | N[illegible] | M[illegible] |
| M[illegible] | L[illegible] | N[illegible] |
| N[illegible] | M[illegible] | ? |


ఎ) $L_{100}$ బి) $N_{80}$ సి) $M_{60}$ డి) $L_{120}$



Panditi Meenakshi Pavan
Senior Faculty

## Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు


36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పార్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు

37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) $100^0$ బి) $90^0$ సి) $105^0$ డి) ఏదీకాదు




పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) ఎ | 8) ఎ | 15) ఎ | 23) ఎ | 31) ఎ | 39) బి |
| 2) బి | 9) డి | 16) డి | 24) బి | 32) సి | 40) సి |
| 3) ఎ | 10) సి | 17) బి | 25) ఎ | 33) బి | 41) సి |
| 4) సి | 11) ఎ | 18) బి | 26) బి | 34) ఎ | 42) బి |
| 5) ఎ | 12) సి | 19) ఎ | 27) సి | 35) సి | 43) ఎ |
| 6) బి | 13) డి | 20) సి | 28) సి | 36) బి | 44) బి |
| 7) సి | 14) సి | 21) బి | 29) ఎ | 37) డి | 45) సి |
| | | 22) డి | 30) బి | 38) ఎ | 46) బి |

## JOBS ఉద్యోగాలు

### బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
**మొత్తం ఖాళీలు:** 310
**అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
**క్యాంపస్:** బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
**విభాగాలు:** ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
**అర్హత:** 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
**వయసు:** ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
**ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ:** ఆగస్టు 31
**వేదిక:** Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
**వెబ్‌సైట్:** www. bheledn.com
www.bheldn.com

### ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 32
**పోస్టులు - ఖాళీలు:** రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
**అర్హత:** కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
**వయసు:** 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక:** రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.100
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 8
**దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 15
**చిరునామా:** The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
**వెబ్‌సైట్:** www.recruit.iitm.ac.in

### డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 11
**అర్హత:** ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
**వయసు:** 28 ఏళ్లు మించరాదు
**స్టయిపెండ్:** మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
**ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
**దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 7
**చిరునామా:** Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

# గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

## ఆదేశిక సూత్రాలు

